

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 18 నవంబర్ 2023 | www.navatelangana.com

ఎర్రజెండాతోనే ఉచిత విద్యా, వైద్యం

- ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) ఎజెండా
- సుత్తి కొడవలి సుక్క గుర్తుకే ఓటేయాలి
- సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి 8లో...
- ఆ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం




బీజేపీ డకౌట్, కాంగ్రెస్‌కు డిపాజిట్లు దక్కవు

- బీఆర్ఎస్‌ను బూతులు మాట్లాడుతున్న వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి సీఎస్‌లో...
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- మర్కుక్, జగదేవ్‌పూర, రాయపోల్ మండల కేంద్రాల్లో రోడ్ షో



ఫిరాయింపులతో మారుతున్న సమీకరణాలు





- బీజేపీ, కాంగ్రెస్‌లో భారీగా రెబల్స్ రాజీనామాలు
- డబ్బులకు టికెట్లు అమ్ముకున్నారంటూ ఆరోపణలు
- అసమ్మతి నేతల ఇళ్లకెళ్లి సంప్రదిస్తున్న హరీశ్‌రావు
- విపక్ష శిబిరాలను బలహీన పరిచే వ్యూహాలు
- సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో చేరికలపై ఫోకస్
- సీఎం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నేతలు

'మెతుకు సీమ మెదక్ ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ నువ్వానేనా అన్నట్లుగా తల పడుతున్న వేళ పార్టీ ఫిరాయింపుల ప్రక్రియ కొత్త సమీకరణలకు దారి తీస్తోంది. టికెట్ రాకపోవడంతో రెబల్స్‌గా నామినేషన్ వేసిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు రాజీనామాలు చేస్తూ బిగ్ షాక్ ఇస్తున్నారు. విపక్ష శిబిరాలను బలహీన పరిచే వ్యూహ ప్రతి వ్యూహాలతో పిరాయింపుల పర్వాన్ని ఇరు పార్టీలు కొనసాగిస్తున్నాయి. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా పోటీ నెలకొనడంతో ట్రబుల్ సూటర్ మంత్రి హరీశ్‌రావు తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్ నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకుని గెలిచేందుకు ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవట్లేదు. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ లాంటి నాయకుల్ని పార్టీలో చేర్చుకోవడం, ఇతర పార్టీల మద్దతు కూడగట్టడంలో నిమగ్నమయ్యారు.'

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి వివరాలు 2లో

రాష్ట్రానికి కేసీఆర్ అందోల్‌లో చంటి 1

- 50 ఏండ్లలో కాంగ్రెస్ చేయని పనులు.. పదేండ్లలో కేసీఆర్ చేశారు 8లో...
- మైనార్టీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం
- జోగిపేట మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ

ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య

- ఓ ప్రమాదానికి కారణమయ్యాడని ఇటీవలే విధుల నుంచి తొలగింపు
- ఆ మనస్తాపంతో పాటు.. యాజమాన్యం వేధింపులతో అఘాయిత్యం : మృతుని కుటుంబ సభ్యుల ఆరోపణ
- జహీరాబాద్‌లో ఘటన మెయిన్ పేజీలో

గీతమ్‌ను సందర్శించిన 'ఆవిష్కార్' విద్యార్థులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆవిష్కార్ జూనియర్ కళాశాల విద్యార్థులు, వారి అధ్యాపకులతో పాటు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని శుక్రవారం సందర్శించి విలువైన అభ్యాస అనుభవాన్ని పొంద డంతో పాటు నాణ్యమైన విద్య, పరిశోధన, కార్యనిర్వాహక శిక్షణ ప్రపంచాన్ని అన్వే షించే అవకాశాన్ని పొందారు. గీతం విద్యా సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వ హించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యా పకుల నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. మూడు బందాలుగా విభజించిన సుమారు 275 మంది 12వ తరగ తికి చెందిన ఎంపీసీ విద్యార్థులు గీతమ్‌లోని వివిధ విభాగాలు, మౌలిక సదుపాయాలు, అధునాతన ప్రయోగశాలలు, అత్యాధునిక గ్రంథాలయం వంటి వాటిని సందర్శించారు. ఇందులో భాగంగా ఏరో క్లబ్, జీ ఎలక్ట్రా, నైపుణ్యాభివద్ధి కేంద్రం, సివిల్, మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ల్యాబ్ లను కూడా చూసి, పలు వివరాలు తెలుసుకున్నారు. కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి. రామశాస్త్రి గీతం, దాని విభిన్న కార్యక్రమాల గురించి వివ రించారు. ఆయా విభా గాలపై లోతైన అవగా హనను అందించడంతో పాటు ప్రతి విభాగం లోని ప్రత్యేకతలు, కెరీర్ అవకాశాలను వివరిం చారు. ఈఈసీఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కె. మంజునాథాచారి వందన సమర్పణ చేశారు. డాక్టర్ ఆరిఫ్ మహ్మద్ అబ్దుల్, డాక్టర్ కె.ప్రవీణ్ కుమార్, హెచ్. రవి తదితరులు ప్రయోగాత్మక అనుభవ కార్యకలాపాలను ఈ సందర్భంగా నిర్వహించారు. లిబరల్ మిగతా 2లో

చక్కర పరిశ్రమను తెరిపిస్తాం

- లేనియెడల ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం
- జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ 7లో...

ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపించండి

- పటాన్‌చెరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడండి
- సీపీఐ(ఎం)అభ్యర్థి మల్లికార్జున్
- పాశమైలారం పారిశ్రామిక ప్రాంతం, పటాన్‌చెరులో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపించాలని.. అందుకు సీపీఐ(ఎం) అభ్యర్థిగా బరిలోకి దిగన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని మల్లికార్జున్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు పట్టణంలో మార్కెట 'ఏరియా, సరాయి, చైతన్యనగర్, గొనెమ్మబస్తి, ఎంజిరోడ్, జేపి కాలనీ, అంబేడ్కర్ కాలనీతో పాటు.. మండలంలోని పాశమైలారం, క్యాసరం గ్రామాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లా డుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గం ఆసియా లోనే పేరుగాంచిన పారిశ్రామిక ప్రాంతంగా ఉన్నదని.. ఇక్కడ లక్షలాదిమంది కార్మికులు ఉన్నారన్నారు. ఎన్నికల సందర్భంగా పాలక



పార్టీలు కార్మికుల కోసం హామీలు ఇవ్వడం తప్పా.. చేసిందేమీ లేదని మండిప డ్డారు. కార్మి కుల హక్కుల కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతున్నదని గుర్తు చేశారు. కాబట్టి కార్మి కుల తరపున అసెంబ్లీలో గొంతు ఎత్తే అవకాశం తనకు ఇవ్వాలని.. సుత్తి కొడవలి చుక్క గుర్తుకు పై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యద ర్శివర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మాణిక్, పార్టీ సీనియర్ నాయకులు వాజిద్ అలీ, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, నాయకులు, నాగేశ్వరరావు, పాండురంగ రెడ్డి, అనంత రావు, ప్రవీణ్, వీఎస్ రాజు, సీఐటీ యూ నాయ కులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ

గీతమ్‌ను సందర్శించిన 'ఆవిష్కార్' విద్యార్థులు

(మొదటిపేజీ తరువాయి)

ఎడ్యుకేషన్‌పై సైన్స్ అధ్యాపకులు చర్చాగోష్ఠిని నిర్వహించి, చక్కటి విద్యా ప్రాముఖ్యత, వ్యక్తిగత-వత్తిపరమైన వద్ధిపై దాని ప్రభావాలను విడమరిచి చెప్పారు.గీతం హైదరాబాద్ అడ్మిషన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.శివకుమార్, ఆయన సహెూద్యోగి ఎన్. శివ మల్లికార్జున రావు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఆవిష్కార్ విద్యార్థులను స్వాగతి ంచడం ఆనందంగా ఉందని, నాణ్యమైన విద్య, వివిధ రంగాలలోని అపార కెరీర్ అవకాశాలు జూనియర్ కళాశాల విద్యార్థులకు తెలియజేశామన్నారు.



జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకటరెడ్డినగర్‌లో పటాన్చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డికి ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి, కౌన్సిలర్లు జయమ్మ, గోపాలమ్మ, చంద్రయ్య స్థానిక నాయకులు యాది రెడ్డి, సంపత్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, రాజ్‌గోపాల్, మాజీ ఎంపీటీసీ రాజు, రమణయ్య, కష్ణ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటయ్య, భాస్కర్, నరేందర్, చిన్న, సాయినాథ్ రెడ్డి, వెంకి, ఆజాం, ఆటో యూనియిన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ పట్టణంలోని వార్డుల్లో మున్సిపల్ చైర్మెన్ రూబీన నజీబ్ ప్రచారం నిర్వహించారు. నారాయణఖేడ్ పట్టణాన్ని అభివద్ధి పథంలో తీసుకెళ్తున్న భూపాల్‌రెడ్డి మరోమారు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ అభిషేక్ షట్కర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన ఎస్సై

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పిల్లోడి గ్రామం వద్ద శుక్రవారం నాడు బారాస ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పర్యటను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తల నిరసనను చిత్రీకరిస్తున్న మునిపల్లి మండల విలేకరులపై స్థానిక ఎస్సై సురేష్ దురుసుగా ప్రవర్తించారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్న విషయాన్ని స్థానిక ఓ మీడియా ప్రతినిధి వీడియో చిత్రీకరిస్తుండగా నిరసనకారులను వదిలేసి మీడియా ప్రతినిధి వైపు ఆవేశంగా కోపంగా దూసుకొచ్చారు. వీడియో చిత్రీకరిస్తే బాగుండదని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సురేష్ కు మీడియా ప్రతినిధులకు మధ్య వాగ్వాదం జరిగింది స్థానిక నాయకుల జోక్యంతో గొడవ సద్దుమణిగింది.

గాంధీనగర్‌లో కుక్కల వీరంగం..

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో గురువారం రాత్రి కుక్కలు వీరంగం సృష్టించాయి. పలువురు మీద దాడి చేసి గాయపరిచాయి. దాంతో స్థానిక ప్రజలు భయాందోళనలో ఉన్నారు. వీధి కుక్కల బారి నుంచి తమను కాపాడాలని కోరుతున్నారు.

బీఆర్ఎస్‌కు అన్నారం సర్పంచ్ రాజీనామా



నవతెలంగాణ-గుమ్మడిదల

సుమారు ఏడాది క్రితం సస్పెన్షన్‌కు గురైన మండలంలోని అన్నారం సర్పంచ్ తిరుమల వాసు.. శుక్రవారం బీఆర్ఎస్‌కు రాజీనమా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొన్నేండ్లుగా బీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తూ.. రెండు పర్యాయాలు సర్పంచ్‌గా కొనసాగిన తనపై లేనిపోని నిందలు వేసి ఉపసర్ప ంచ్‌ని ఇన్చార్జి సర్పంచ్‌గా కొనసాగిస్తున్నారన్నారు. ఇంత జరిగినా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు అన్యాయం జరిగినా.. ఏమాత్రం పట్టించుకోని పార్టీలో తాను కొనసాగలేనంటూ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్‌కు మొబైల్ ద్వారా రాజీనామా పత్రాన్ని పంపినట్టు చెప్పారు. త్వరలోనే తన అనుచర గణంతో మరో పార్టీలో చేరుతామన్నారు.

ఫిరాయింపులతో.. మారుతున్న సమీకరణాలు

మొదటిపేజీ తరువాయి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని ఏడు నియోకజవర్గాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా పోటీ నెలకొంది. గెలుపుపై స్పష్టమైన ధీమా వ్యక్తం చేసే పరిస్థితి ఇరు పార్టీల్లోనూ కనిపిస్తలేదు. అభ్యర్థుల గెలుపు బాధ్యతను బుజాలపై వేసుకున్న మంత్రి హరీశ్‌రావు ఈ ఏడు నియో జకవర్గాలపై కేంద్రీకరించి విస్త్రంగా పర్యటిస్తున్నారు. పా ర్టీ నాయకులు, క్యాడర్‌లో జోష్ నింపడంతో పాటు ఇతర పార్టీల నాయకుల్ని తమ వైపు తిప్పుకుంటున్నారు. ఇతర పార్టీల్లో సుదీర్ఘకాలం పార్టీ కోసం పనిచేసిన ముఖ్య నాయకులపై పోకస్ పెట్టారు. మొదట్లో బీఆర్ఎస్ అసమ్మతి నేతల్ని కాంగ్రెస్ మచ్చిక చేసుకుంది. ఆ మేరకు కొంత బీఆర్ఎస్‌కు నష్టం వాటిల్లింది. దాని నుంచి బయ టఎ డేందుకు కాంగ్రెస్, బీజేపీలోని అసమ్మతి నేతలకు బీఆ ర్ఎస్ గాలమేస్తోంది. సొంత పార్టీపై తిరుగుబాటు చేయ డం, ఇతర పార్టీల్లో చేరడం వంటి పరిణామాలతో ఎవరిపై ఎవరు పైచేయి సాధిస్తున్నారో అర్థం కాని పరిస్థితులు న్నాయి. తాజా పరిస్థితుల్ని తమకు అనుకూలంగా మల్చు కునేందుకు అధికారపార్టీ అన్ని అస్త్రాల్ని ప్రయోగిస్తుంది.

చితికల పడ్డ బీజేపీ..

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీ పార్టీ రోజు రోజుకూ చతికిల పడుతోంది. కొత్త, పాత మెలికలైతే పార్టీ పుంజుకుంటుందని బావించిన కమలం నేతల వ్యూహాలు బెటిసికొట్టాయి. బీఫారాలిచ్చే వేళ ఆ పార్టీలో అసమ్మతి జ్వాలలు రగిలి పార్టీ కార్యాలయాల్ని ధ్వంసం చేయడం, రాష్ట్ర అధ్యక్షులను దుర్భాషలాడడం వంటి పరిణామాలకు దారి తీసింది. దుబ్బాక, గజ్వేల్‌లో బీజేపీ ఎమ్మెల్యేలైన రఘునందన్‌రావు, ఈటెల రాజేందర్ పోటీ చేస్తున్నారు. వీరు తప్ప ఉమ్మడి మెదక్ జిల్లాల్లో ఏ ఒక్క నియోజ కవర్గంలోనూ చెప్పుకోదగ్గ అభ్యర్థి కనిపించట్లేదు. ఉన్న వాళ్లను సైతం కాపాడుకోలేకపోతున్నారు. పటాన్‌చెరు, సంగారెడ్డి, మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో బీజేపీ రెబల్స్ తిరు గుబాటు చేసి ఆ పార్టీ ఆంతరంగిక వ్యవహారన్నీ వీధిన పడేశారు. తాజాగా ఆ పార్టీ కార్యవర్గ సభ్యుల స్థాయి నాయకులంతా వరుకకట్టి పార్టీకి రాజీనా మా చేశారు. సంగారెడ్డి టికెట్ ఇచ్చి నామినేషన్ వేసిన తర్వాత బీఫాం ఇవ్వకుండా మరో వ్యక్తికి ఇవ్వడం తో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ దేశ్‌పాండే పార్టీని వీడారు. 2018 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన ఆయన ఐదేళ్లుగా పార్టీ కోసం పనిచేశారు. తనకు టికెట్ ఇవ్వకుండా ఇటీవల పార్టీలో చేరిన వ్యక్తికి టికెట్ అమ్ము కున్నారంటూ ఆరోపిస్తూ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ ఎస్‌లో చేరారు. దీంతో సంగారెడ్డిలో బీజేపీ మరింత బలహీనపడింది. పటాన్‌చెరులో టికెట్ ఇవ్వలేదని శ్రీకాం త్ గౌడ్ సైతం పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. అందోల్ నియోజకవర్గంలో గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి మూడో స్థానంలో నిలిచిన సుధాకర్‌రెడ్డి బీజేపీని వీడి గులాబీ జెండా పట్టారు. గజ్వేల్‌లో ఈటెల రాజేందర్ పోటీ చేస్తుండడంతో పాత బీజేపీ వాళ్లంతా పార్టీని వీడుతున్నారు. నర్సాపూర్ టికెట్ దక్కని సీనియర్ నాయకుడు గోపి కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

పార్టీని వీడుతున్న కాంగ్రెస్ సీనియర్లు..

పార్టీని నమ్ముకుని పనిచేసిన కొందరు కాంగ్రెస్ నాయకులకు టికెట్లు దక్కలేదు. దీంతో వాళ్లంతా పార్టీని వీడుతున్నారు. నర్సాపూర్, పటాన్‌చెరు టకెట్లు ఆశించిన గాలి అనిల్‌కుమార్‌ను అధిష్టానం పక్కన పెట్టింది. దీంతో ఆయన రెబల్‌గా నామినేషన్ వేశారు. ఆయనతో కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి చర్చలు జరిపినా ఫలిం చలేదు. అనిల్‌కుమార్ కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. వెంటనే మంత్రి హరీశ్‌రావు అనిల్‌కుమార్ ఇంటి గడప తొక్కారు. చర్చలు జరిపి నర్సాపూర్ సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకునేలా ఒప్పించారు. దీంతో . నర్సాపూర్, పటాన్‌చెరు నియోజవకర్గాల్లో బీఆర్ ఎస్‌కు కలిసిరానుంది. మెదక్‌లో సీనియర్ నాయకులు మేడం బాలకృష్ణకు టికెట్ రాకపోవడంతో ఆయన బీఆం ఎస్‌లో చేరిపోయారు. ముఖ్యమైన నాయకుల్ని తమ వైపు తిప్పుకునే ప్రక్రియ కొనసాగుతోంది. కాంగ్రెస్‌ను బలహీన పర్చే వ్యూహాల్ని బీఆర్ఎస్ అమలు చేస్తుంది.

పై చేయి సాధించే వ్యూహాలు

10 నియోజకవర్గాల్లోనూ పై చేయి సాధించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహారిస్తున్నాయి. మొదట్లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా వలసొ చ్చారు. తాజాగా కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు పెరిగాయి. దీంతో బలాబలాల్లో మార్పులొ స్తున్నాయి. సిద్దిపేద, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నుంచి నామమాత్రం పోటీయే ఉంది. గజ్వేల్, దుబ్బాకలో బీజేపీ నుంచి బలమైన అభ్యర్థులున్నా గెలిచే ందుకు సరిపడ పార్టీ బలంలేదు. అభ్యర్థుల బలం తప్ప పార్టీ పెద్దగా లేదు. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థులున్నా బీఆర్ ఎస్‌ను ఓడించే పరిస్థితి లేదు. మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్‌చెరు, అందోల్, జహీరాబాద్, నారా యణఖేడ్, మెదక్, నర్సాపూర్ నియోకజవర్గాల్లో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ ఢీ అంటే ఢీ అంటున్నాయి. ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతతో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యేల పట్ల కూడా వ్యతిరేకత కనిపిస్తుంది. ఆ వ్యతి రేకత కాంగ్రెస్‌కు కలిసిరానుంది. దీంతో గులాబీ నేతలు అలర్ట్ అయ్యారు. ఆ నష్టాన్ని మరో రూపంలో పూడ్చు కునే పనిలో పడ్డారు. సీఎం కేసీఆర్, హరీశ్‌రావు ఉమ్మడి జిల్లాపై పోకస్ పెట్టారు. గట్టి పోటీ ఉన్న ఐదారు నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీజేపీని బలహీన పరిచే ప్లాన్ అమలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ఆపరేషన్ ఆకర్ష్ వల్ల బీజేపీ పూర్తిగా చతికిల పడింది. అలాగే కాంగ్రెస్‌నూ బలహీన పరిచ్చేలా చేరికలను కొనసాగిస్తుంది.

ఆటో, బైక్ ఢీ.. ఒకరి మృతి

నవతెలంగాణ-ఝరాసంగం

ఆటో, బైక్ ఢీకొన్న ఘనటలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కోహిర్ మండల పరిధిలోని మద్రి గ్రామానికి చెందిన సజ్జాపూర్ సత్యనారాయణ(28) నెలరోజుల నుంచి ఓ స్టార్ ఫైనాన్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలో ఫీల్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ప్రతీరోజు ఉదయం ఫైనాన్స్ కలెక్షన్‌కు జహీరాబాద్ పట్టణం నుంచి ఝరాసంగం గ్రామానికి బైక్‌పై వస్తుండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం కూడా వెళ్తుండగా.. కుప్పానగర్ గ్రామంలోని గుబ్బడి సంగమేశ్వర స్వామి ఆలయం మూల మలుపులో నారాయణఖేడ్ పట్టణం నుంచి ఎదురుగా ఆటో రావడంతో.. ఆ రెండు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి.



దీంతో బైక్ పై ఉన్న సత్యనారాయణ తలకు బలమైన గాయాలు అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృత దేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి సజ్జాపూర్ నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల పోటాపోటీ ప్రచారం





నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పోటాపోటీగా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 13,14 వార్డుల్లో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అభ్యర్థిత్వాన్ని బలపంచాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 11,12, వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఆ పార్టీ అభ్యర్థి దామోదర రాజనర్సింహను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదు

నవతెలంగాణ-పటాన్‌చెరు

చట్‌పూజకు అనుమతి కోరితే పోలీసులు వ్యవహరించిన తీరు సరి కాదని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కనుసన్నలో పటాన్‌చెరు పోలీసులు ఉన్నారని ఆరోపించారు. బీజేపీ ఆధ్వర్యంలో చట్ పూజకు పోలీసుల అనుమతి కోరితే కాలయాపన చేసి చివరకు నిరాకరించడం.. అంతకు పూర్వం అదే బీఆర్ఎస్‌కు అనుమతించడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు.



మహిళల ఆర్థికాభివృద్ధికి సహకార సంస్థ కృషి

- జిల్లా సహకార సంస్థ అధికారి తుమ్మల ప్రసాద్
- 70వ సహకార సంఘం వారోత్సవాలను ప్రారంభం

నవతెలంగాణ-జహీరాబాద్

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సహకార సంస్థ ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని జిల్లా సహకార సంస్థ అధికారి తుమ్మల ప్రసాద్ అన్నారు. స్థానిక డిడిఎస్ కార్యాలయంలో శుక్రవారం 70వ సహకార సంఘం వారోత్సవాలను ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. డిడిఎస్ సంఘం వారు 1990 నుండి నేటి వరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. డీడీఎస్ మహిళా సంఘాల వ్యాక్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అన్నిటికీ సహకార సంస్థ చేయూతనిస్తుందన్నారు. ఇప్పటికే 67 లక్షల టర్నవర్తో సంస్థ ముందుకు సాగడం హర్షించదగ్గ విషయమన్నారు. చిరుధాన్యాలను పండిస్తున్న రైతులకు ఆదుకునేందుకు పంట నష్టం జరిగే సమయంలో వారికి ఆర్థిక సహాయాన్ని కూడా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో సహకార సంస్థ అధికారులు శ్రీనివాసరావు, అంజయ్య, నిర్మల డీడీఎస్ సంఘం నాయకులు ముగ్గులమ్మ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో 147 కేసుల్లో... రూ.4,61,60,738 నగదు సీజ్

జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ - సంగారెడ్డి

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఇప్పటివరకు 147 కేసులలో రూ.4,61,60,738/- సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.50 వేలకు మించి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న 147 మంది వ్యక్తుల నుంచి రూ.4,61,60,738/-లు సీజ్ చేయడం జరిగిందని, అందులో ఇప్పటివరకు సరియైన ఆధారాలు సమర్పించిన 133 మందికి రూ.3,08,55,738/- ల నగదు విడుదల చేసినట్లు తెలిపారు.మిగిలిన 14 కేసులలో సీజ్ చేసిన రూ. 1,53,05,000/- లకు సంబంధించి మూడు కేసులలో 1,37,26,000/- ఆదాయ పన్ను శాఖకు రెఫెర్ చేసినట్టు తెలిపారు. మిగిలిన 11 కేసులకు సంబంధించి రూ.15,79,000/- లకు సరి అయిన ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సమర్పించి డబ్బును విడుదల చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఏవేని సందేహాల నివృత్తికి జిల్లా గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ మోహన్ రెడ్డి సెల్ ఫోన్ నెంబర్ 8978588552లో సంప్రదించ వచ్చని తెలిపారు.

చందాయిపేటలో ఇంటింటి బీఆర్ఎస్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయ్ పేట గ్రామంలో సర్పంచ్ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేయమని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్, ఉపసర్పంచ్ సంతోష్ కుమార్,బుడ్డ సంతోష,బుడ్డనాగమణి,గొంది నాగలక్ష్మి ,పెద్దోళ్ళరాణి, బుడ్డ శ్రీలత,శివునూరిమమత, బుడ్డరాజు, అవుబోతు నాగరాజు, బిట్ల మహేష్,ఎర్ర దుర్గాపతి, మంగలిసాయి,మంగళ వెంకట్,ఎండి ఫారుక్,చుంచరకోటస్వామి, సిహెచ్ రాజు, జింకస్వామి, సాకలినరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజక వర్గం రానున్న ఐదు సంవత్సరాల చేయబోయే ముఖ్యమైన అభివృద్ధి పనులనుగాను 16 అంశాలతో కూడిన మ్యానిఫెస్టోను విడుదల చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్, టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, నియోజకవర్గ కోఆర్డినేటర్ పట్నం మాణిక్యం మాట్లాడారు. సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక బీఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో లైన్ తీసుకొస్తామని అన్నారు. ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సంగమేశ్వర ప్రాజెక్టు ద్వారా పంట పొలాలకు నీరు ఇస్తామని అన్నారు. సంగారెడ్డి కి ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తామన్నారు. సదాశివపేట, సంగారెడ్డికి శాశ్వత నూతన టెక్నాలజీతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామన్నారు. సంగారెడ్డి నియోజవర్గంలో కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని వారికి ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని అన్నారు. సంగారెడ్డి సదాశివపేట, లో రవీంద్ర భారతి తరహాలో ఆడిటోరియం ఏర్పాటు చేస్తామన్నారు. మహబూబ్ సాగర్ చెరువు, రాజీవ్ పార్క్ ను ఆధునీకరణ చేస్తామని అన్నారు. సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్ తీర్చిదిద్దుతామని అన్నారు. రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్ హార్టికల్చర్ పాలిటెక్నిక్, మహిళల కోసం జూనియర్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. మైనార్టీల కోసం రెసిడెన్షియల్ కాలేజీలను ఏర్పాటు చేస్తామన్నారు మైనార్టీల కోసం కళ్యాణ మండపం నిర్మిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావు, సంగారెడ్డి అభివృద్ధికి చేసేందుకు హామీ ఇచ్చారని తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం ప్రజలు కల్పించాలని అన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టించే ప్రయత్నం చేస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చగొట్టే మాటలు చెప్పి గొడవలకు దింపే ప్రయత్నం చేస్తారని బీఆర్ఎస్ నాయకులు శాంతియుతంగా ఉండాలని కార్యకర్తలకు కోరారు. నిత్యం ప్రజలు అందుబాటులో ఉండే వ్యక్తి చింతా ప్రభాకర్ అని ఆయనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ రాజేందర్, కాసాల బుచ్చిరెడ్డి, డాక్టర్ శ్రీహరి, నరహరి రెడ్డి, రాజేశ్వరరావు దేశ్పాండే, శివరాజ్ పాటిల్, మనోహర్ గౌడ్, విజేందర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండో విడుత ర్యాండమైజెషన్ ప్రక్రియ పూర్తి



నవతెలంగాణ-మెదక్

సాధారణ ఎన్నికలు -2023, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను ఎన్నికల జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించి పూర్తిచేశారు. సాధారణ పరిశీలకులు పృథ్వీరాజ్ ర్యాండమైజెషన్ ను నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓపీఓలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించామని తెలిపారు. విడతలుగా ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం పై కలెక్టర్ పరిశీలకుల దృష్టికి తెచ్చారు. జిల్లాలోని రెండు సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 764 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పోలింగ్ విధుల కోసం సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. 09 శాతం రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా రెండు నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలలో మహిళా బృందాన్ని, యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారులు అంబదాస్ రాజేశ్వర్, శ్రీనివాస్, ఈడిఎం సందీప్ కుమార్, ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

పంచాయతీ భవనానికి మూడు గుంటల భూమి





నవతెలంగాణ-కౌడిపల్లి

గత ఐదు సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రభుత్వం తాండాలను పంచాయతీగా చేయడంతో నూతన గ్రామపంచాయతీ నిర్మాణం కోసం సర్పంచ్ జీవులా నాయక్ తన సొంత భూమి మూడు గుంటల అప్పగించారు. శుక్రవారం మండల పరిధిలోని మనంతాయపల్లి తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ జీవుల నాయక్ ప్రభుత్వం ఇటీవల నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటైన కావడంతో వారు గ్రామపంచాయతీలు నిర్మించుకునేందుకు రూ.20 లక్షలు మంజూరు చేసింది. ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ జీవుల నాయక్ తనకున్న కొంత భూమిలో జోగిపేట మెదక్ హైవే రహదారి పక్కన సర్వేనెంబర్ 525 మూడు గంటల భూమిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జీవుల నాయక్ మాట్లాడుతూ పంచాయతీకి ఎల్లవేళలా తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. దాదాపు 18 లక్షల విలువైన భూమిని గ్రామపంచాయతీ ఇవ్వడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఒక వంద సంవత్సరాలు తన పేరు స్థిర స్థాయిగా ఉంటాదని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏ నిధులు మంజూరు చేసిన గ్రామాల్లో ఖర్చు చేసి నీటి సమస్య విద్యుత్ దీపాలు సీసీ రోడ్ల నిర్మాణం హరితహారంలో మొక్కలు నాటడం కార్యక్రమాలు చేసి అభివృద్ధి పథంలో మనంంతాయపల్లి తాండ పంచాయతీని ముందు ఉంచామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ బషీర్ పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న దేశాయ్ బీడీ కంపెనీ యాజమాన్యం
కార్మిక శాఖ పట్టించుకోవడంలేదని కార్మికుల ఆందోళన



నవతెలంగాణ - నిజాంపేట

దేశాయి బీడీ కంపెనీ నిజాంపేటలో స్థాపించి దాదాపు 55 సంవత్సరాలు అవుతున్నది. ఈ కంపెనీలో దాదాపు 33 బ్రాంచీలు పనిచేస్తున్నాయి. దాదాపు 5వేల మంది బీడీ కార్మికుల వరకు పనిచేస్తున్నారు. ప్రతినిత్యం బీడీ కార్మికులు ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు బీడీలు చేస్తూ తమ జీవనాన్ని గడుపుతున్నారు. "రెక్కాడితే గానీ డొక్కాడనీ" జీవితాలు బీడీ కార్మికులవి. నిజాంపేట దేశాయ్ బీడీ కంపెనీకి సంబంధించిన బీడీ కార్మికులు శుక్రవారం దేశాయి బీడీ కంపెనీ అధికారులతో వాగ్వివాదం చోటు చేసుకుంది. బీడీ కంపెనీ నిర్వాహకులు ఆకు తంబాకు సరిగా వేయడం లేదని నల్లటి ఆకు వేస్తూ తెల్లటి బీడీలు తీసుకురావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎక్కడి నుండి తీసుకురావాలంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రనకా పగలనకా బీడీలు చేస్తుంటే గుల్ల చాటు గంప చాటు పేరుతో బీడీలు కట్ చేస్తున్నారని, ఒకపక్క కురుకురే మురుమురెలు తీసుకోవాలని మిఠాయిలు స్వీట్ బాక్సు తప్పకుండా తీసుకుంటేనే ఆకు తంబాకు వేస్తాము లేకుంటే లేదు అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ యాజమాన్యాలు కార్మికులను ఏదోరకంగా దోపిడీకి గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .బీడీ కార్మికుల బాధలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. కార్మిక శాఖ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకు తంబాకు సరిపడేంత వేసి కార్మికులను ఆదుకోవాలని నాణ్యమైన ఆకు వేయాలని దేశాయి బీడీ కంపెనీ నిర్వాహకులను వేడుకుంటున్నామన్నారు.

కాంగ్రెస్‌లోకి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు



నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచెడ్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షుడు చిట్కుల్ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సర్వర్ మీర్జా లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిలిపిచేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, తార విష్ణువర్ధన్ రెడ్డి, విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ లో సముచిత స్థానం ఉండదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో నాయకుల ఒంటెద్దు పోకడ కారణమని వారి తీరు నచ్చకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి తారా విష్ణువర్ధన్ రెడ్డి, విట్టల్ రెడ్డి , మాజీ సర్పంచ్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే నియోజకవర్గ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందిందని సంక్షేమ పథకాలతో నిరుపేదలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రిని తిరిగి మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి మూడోసారి అధికారంలోకి తీసుకురావాలంటూ కోరారు. అనంతరం ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూంలో ప్రచారం చేపట్టి కేసీఆర్ తోనే నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలో అందాయని ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ యంజల సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి, నాయకులు పురం రవి ముదిరాజ్, కోనాయిపల్లి ఉపసర్పంచ్ మన్నే ధర్మేందర్ ,శివగోని పెంట గౌడ్, పంజా బిక్షపతి, నాగిరెడ్డి, మహబూబ్ రెడ్డి లతోపాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రభాకర్ రెడ్డి కోలుకోవాలని గుడిలో హెూమం



నవతెలంగాణ- చేగుంట

కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకొని, ప్రజల మధ్యకు రావాలని ఆలయ ధర్మకర్త గోల్కొండ కిషన్ రావు దేశ్‌ముఖ్ అన్నారు. చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో శుక్రవారం మృత్యుంజయ హెూమ మహెూత్సవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త గోల్కొండ కిషన్ రావు దేశముఖ్ నిర్వహించారు. ఈ హెూమాన్ని ఐదుగురు వేద పండితుల ద్వారా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తొందరగా కోలుకొని, ప్రజల మధ్యకు రావాలని, అలాగే దుబ్బాకలో భారీ మెజారిటీతో గెలవాలని ఈ హెూమా నిర్వహించామన్నారు. ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ప్రభుత్వం రాబోతుందని, దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తున్నారని, ప్రజలందరూ ఆయనను ఆశీర్వదిస్తున్నారని అన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలే మరోసారి ఆశీర్వదిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోరగొల్ల రాములు, మాజీ ఉపసర్పంచ్ వడ్ల రాజు, యువ నాయకులు కనకరాజు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యం



నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ పథకాల ప్రవేశపెట్టిందని రాష్ట్ర లంబడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పుల్ సింగ్ నాయక్ అన్నారు. శుక్రవారం మెదక్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. రోడ్లు, మురికి కాలువలు, తాగునీటి సమస్యలతో తండాల్లో ప్రజలు అవస్థలు పడ్డారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తాండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటుచేసినట్లు గుర్తు చేశారు. పోడు భూములకు పట్టాలిప్పించిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటుతో తండాలకు మహర్దశ వస్తుందన్నారు.గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించిన ప్రభుత్వానికి గిరిజనులంతా అండగా నిలబడి మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బంజారా, రాష్ట్ర, జిల్లా నాయకులు రాజేందర్ నాయక్, పుల్ సింగ్ నాయక్, వాసు నాయక్, శ్రీను నాయక్, గోపాల్ నాయక్, రోహిత్ నాయక్, శ్రీను నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, రంజిత్ నాయక్, మోహన్ నాయక్, సుధీర్ నాయక్, అరుణ్ నాయక్, జగన్ నాయక్, సంగ్య నాయక్, నరేందర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కొత్త ప్రభాకర్ రెడ్డి విజయానికి సహకరించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకుందామని మల్లుపల్లి సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లుపల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకుందామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమపథకాలను అందించిన ఘనత కేసీఆర్ తోనే సాధ్యమైందన్నారు. గ్రామ అధ్యక్షులు చంద్రం, మాల మల్లేశం, గోటం సాయికుమార్ రాజి రెడ్డి, ధర్మయ్య, పరశురాములు, అరుణ్, హరి, మెకానిక్ సాయికుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు గిరిజన విద్యార్థి సంఘాల మద్దతు

- గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్



నవతెలంగాణ-నర్సాపూర్

త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గిరిజన విద్యార్థి సంఘం తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కేసీఆర్ ప్రభుత్వంలో పోడు, సాగునీటికొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు రోహిత్ నాయక్ ,శ్రీను నాయక్ ,సుధీర్ నాయక్ , అరుణ్ నాయక్, జడ్పిటిసి బాబ్యా నాయక్, రాజేందర్ నాయక్, శివాజీ నాయక్, జగన్, సిద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను అన్ని విధాల ఆదుకుంటాం

- దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-గజ్వేల్

నియోజకవర్గంలో దివ్యంగులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని విధాల దివ్యాంగులను ఆదుకుంటున్నారని రానున్న కాలంలో పెన్షన్ సౌకర్యం మరింతగా కల్పిస్తామన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి కావాలని దివ్యాంగులు దీవించాలన్నారు. దివ్యాంగుల దీవెన కోటి దీవెనలతో సమానమన్నారు. నియోజకవర్గంలో నలుమూలల్లో అభివృద్ధి జరిగి దేశానికి మోడల్‌గా నిలిచిందన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తే గజ్వేల్ అభివృద్ధిని మరింత చేస్తామన్నారు. వైశ్య ఫౌండేషన్, డాక్టర్స్, ఆర్ఎంపీలు, మెడికల్ అసోసియేషన్, మైనార్టీ సోదరులకు అందరూ ఐకమత్యంగా ఉండి కేసీఆర్‌కు లక్ష మెజార్టీ తీసుకురావాలన్నారు. ఎన్నికలు రాగానే నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ కేసీఆర్ గజ్వేల్‌లోనే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లా సహకార చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశంగౌడ్, మండల అధ్యక్షులు బెండ మధు, పట్టణ అధ్యక్షులు నవాజ్ మేరా, సర్పంచులు మద్దూరు శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మెరీడియన్‌లో లెడ్ డిస్కవరీ జోన్ ప్రదర్శన

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



పట్టణంలోని మెరీడియన్ పాఠశాలలో లెడ్ డిస్కవరీ జోన్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల అకాడమిక్స్‌లో భాగంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులకు సంబంధించి రకరకాల నమూనాలను చార్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సెల్ఫీ కార్నర్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో పాఠశాల ప్రాంగణం సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలపై వివరణ ఇచ్చారు. నిజ జీవితంలో గణితము, సైన్సు ఏ విధంగా ఉపయోగపడుతుందో, మానవ జీవితంతో సైన్స్ ఏ విధంగా ముడిపడి ఉందో విద్యార్థులు వివరించారు. పాఠశాలలోని ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఇటీవల జరిగిన జీ20 దేశాల వేషధారణలతో అందరిని అలరించారు. ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి, సౌజన్యలు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ద్వారా శాస్త్రీయంగా ఆలోచించే విధానం పెరిగి జీవితంలో రాణించడానికి తోడ్పడుతుందని తమ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డి, ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి, సౌజన్యలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బహిరంగ సభకు ఏర్పాట్లు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్‌లో ఈనెల 20న కాంగ్రెస్ చేపట్టబోయే భారీ బహిరంగ సభకు శుక్రవారం ఏర్పాట్లను పార్టీ నాయకులు చేపట్టారు. అక్కన్నపేట రోడ్డులో స్తూపం వద్ద బహిరంగ సభ కోసం ట్రాక్టర్లతో చదును చేస్తున్నారు. బహిరంగ సభకు ప్రియాంక గాంధీతో పాటు రేవంత్ రెడ్డి హాజరవుతారని మండల అధ్యక్షులు బంక చందు తెలిపారు.

బీఆర్ఎస్ తోనే ఇంటింటా సంక్షేమ పథకాలు

- సేవ చేసే భాగ్యాన్ని ప్రసాదించండి
- బిఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కౌడిపల్లి

బిఆర్ఎస్ పార్టీతోనే ప్రతి ఇంటింటా సంక్షేమ పథకాలు అందుతాయని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని లింగంపల్లి, బిట్ల తండా, కొట్టాల ,వెల్మకన్న కొత్త చెరువు తండా, మహమ్మద్ నగర్, శేరితండా, కుకుట్లపల్లి బుజరంపేట, పీర్య తాండ, మనంతపల్లి తాండ, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రసంగాలలో వారు మాట్లాడుతూ. ..ప్రజలంతా ఆశీర్వదించి మూడవసారి అధికారంలోకొస్తే ఎన్నో ఏళ్లుగా భూమి కలిగి ఉన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరం పోగు భూములన్ని పట్టాలుగా మారుస్తామని అన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు చేసిన అభివృద్ధి పనులే ఈ ఎన్నికల్లో విజయానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయాలతో రైతులకు నిరంతర ఉచిత విద్యుత్ , రైతుబంధు రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్, ఇలా ఎన్నో మహత్తర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందన్నారు. ప్రజలంతా ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే కేసీఆర్ బీమా, అన్నపూర్ణతో ఇంటింటికి సన్నబియ్యం, ఆసరా పెన్షన్ 5000 పెంపు, రైతుబంధు 16 వేలకు పెంపు, పేద విద్యార్థులకు గురుకులాలు, కేసీఆర్ ఆరోగ్య రక్ష 15 లక్షలకు పెంపు, సౌభాగ్య లక్ష్మితో పేద మహిళలకు జీవన భృతి మహిళలకు గ్యాస్ సిలిండర్ 400కే మహిళా సమైక్యలకు సొంత భవనాలు, గృహ లక్ష్మీ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 3 లక్షల ఆర్థిక సాయం, ఇలా మరెన్నో పథకాల ద్వారా అన్ని వర్గాల వారికి అభివృద్ధి ఫలాలు అందించి ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. ఆశీర్వదించి గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించాలని కోరారు. ఆయా గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ప్రజలు బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు.

సునీత రెడ్డికి మద్దతుగా గాలి ప్రచారం

నర్సాపూర్ అభ్యర్థి సునీత రెడ్డి మండలంలో నిర్వహించిన ఆయా గ్రామాల ప్రచారంలో సీఎం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన గాలి అనిల్ కుమార్ సునీత రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు తీవ్ర అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీతో ఒరిగిందేమీ లేదన్నారు. సునీత రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపుర్ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, జడ్పిటిసి సభ్యురాలు కవిత అమర్ సింగ్ ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ ,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు నర్సింహారెడ్డి, శశిధర్ రెడ్డి, నవీన్ రావ్, నాయకులు , సర్పంచ్ లు దివ్య మహిపాల్ రెడ్డి, ఎల్లం ,సంజీవ్, వనజ శ్యాంసుందర్, సుజాత కాంతారావు, ప్రమీల, సోషల్ మీడియా వారియర్స్ రామాంజనేయులు, ప్రతాప్ గౌడ్, నర్సింలు, తునికి ఆలయ కమిటీ డైరెక్టర్ రవి సాగర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు , అనంతయ్యపల్లి తండా సర్పంచ్ జీవుల నాయక్ నాయకులు ,శ్రీధర్ గుప్తా, కిషోర్ గౌడ్ ,వీరయ్య ,నర్సింగ్ రావు,గౌరెడ్డి, వెంకట్ రెడ్డి,కిరణ్ గుప్తా ,సంతోష్ గౌడ్ ,ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు ,ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీగా తరలివచ్చారు.

కుల బలంపై ఈటల ఆశ

- చీలిక దిశగా ముదిరాజ్ వర్గాలు
- మూడు వైపులా బీసీల చూపు
- బీఆర్ఎస్ తరుపున ముదిరాజ్ మహాసభ నేతలు

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ తన సామాజిక వర్గంపై ఆశలు పెంచుకున్నారు. ముదిరాజ్ సామాజిక వర్గం భరోసాతో గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన మొదట్లో ఉన్న హుషారు ప్రస్తుతం లేదు. దీంతో ఆందోళన ప్రారంభమైంది. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఓట్లను ఈటెల రాజేందర్ ఏ మేరకు తమ వైపు వస్తారో చూడాలి. గజ్వేల్ నియోజకవర్గంలో రెండు లక్షలా 65 వేల ఓట్లున్నాయి. ఇందులో బీసీల ఓట్లు లక్షా 25 వేల వరకు ఉన్నాయి. అందులో ముదిరాజ్ సామాజిక వర్గం ఓట్లు 65 వేల వరకు ఉంటాయి. ఆ ఓట్లపైనే ఈటల రాజేందర్ అనేక ఆశలు పెట్టుకున్నారు. నియోజకవర్గంలో బలమైన పార్టీలుగా ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో ముదిరాజులు కరుడుగట్టిన వారు ఉన్నారు. నియోజకవర్గంలో 30 సంవత్సరాల లోపు ఉన్న యువత బీజేపీ వైపు చూస్తున్నారు. 65 వేల ముదిరాజు ఓట్లపై బీఆర్ఎస్, కాంగ్రెస్ సైతం గురి పెట్టాయి. ఈటల రాజేందర్ గజ్వేల్‌తో పాటు హుజురాబాద్‌లో పోటీ చేస్తున్నారు. దీంతో ఈటెల రాజేందర్ హుజురాబాద్ వైపే మొగ్గు చూపుతారని ముదిరాజ్ సామాజిక వర్గాలు భావిస్తున్నాయి. దీంతో గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న బీసీ కులాలతో పాటు ముదిరాజ్ సామాజిక వర్గం వెనకడుగు వేస్తున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

రంగంలోకి ముదిరాజ్ మహాసభ నేతలు

రెండు మూడు రోజుల్లో ముదిరాజ్ మహాసభ నేతలను బీఆర్ఎస్ రంగంలోకి దించే అవకాశం ఉంది. ముదిరాజ్ కులానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన ముదిరాజ్ ముఖ్య నాయకులు మాజీ టెంపుల్ చైర్మన్ కొట్టాల యాదగిరి నేతతంలో భారీ సభలు పెట్టి అవగాహన కల్పించే అవకాశం ఉంది. ఏడుసార్లు గెలిచిన ఈటల రాజేందర్ ముదిరాజ్ కుటుంబాలకు ఏం చేశారని సంఘం పెద్దలు ప్రశ్నించనున్నారు. గజ్వేల్ పట్టణంలో ముదిరాజ్ సామాజిక భవనాన్ని మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ఈటెల రాజేందర్ హుజురాబాద్‌లో ముదిరాజులకు ఏమైనా భవనాలు నిర్మించారా అని ప్రశ్నిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ తరచుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో బీజేపీకి బలమైన క్యాడర్ లేకపోవడం ఈటలకు మైనస్ అని చెప్పాలి. బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన నాయకులు ముఖ్య భూమిక పోషిస్తున్నారు. దీంతో పాతవారు కొంత అసమ్మతిగా ఉన్నారు. ముదిరాజ్ ఓట్లపై ఆశలు పెట్టుకున్న ఈటలకు పూర్తిస్థాయిలో ఓట్లు పడే అవకాశం లేదు. ముదిరాజ్ ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలతో సభలు సమావేశాలు నిర్వహించాలని బీఆర్ఎస్ ఇప్పటికే నిర్ణయించింది. సీఎం కేసీఆర్, కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పోటీ చేస్తున్నడంతో ముదిరాజ్, బీసీ ఓట్లపై అందరూ దష్టి పెట్టారు. బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులు నియోజకవర్గంలో 90 శాతం ఉన్నారు. మిగతా 10 శాతం ఎస్సీలు, ఇతర సామాజిక వర్గాలు న్నారు. ముదిరాజ్ సామాజిక వర్గం పూర్తిస్థాయిలో ఈటల రాజేందర్ వైపు వెళ్లే అవకాశంలేదు. గత ఎన్నికల్లో బీజేపీకి 1600 ఓట్లే వచ్చాయి. ఈటల రాజేందర్‌కు కుల బలం పై గజ్వేల్‌లో పోటీ చేస్తే ఆయన వ్యక్తిగత ప్రభావంతో ఓట్లు వస్తాయి తప్ప బీజేపీతో మాత్రం కాదనే చెప్పాలి. ఈటల రాజేందర్‌కు పరిచయస్తులు ఒకటి రెండు మండలాల్లో కొందరు మాత్రమే ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు కొందరు అసంతప్తిగా ఉండటం తో వారందరినీ తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నం చేసినా పెద్దగా ఫలించ లేదలేదు. కాసుల గలగలతో పదవి కాలం దగ్గర పడుతున్న సర్పంచ్లు, ఎంపీటీసీలను ఈటల రాజేందర్ వ్యక్తిగతంగా మాట్లాడి పార్టీలో చేర్చుకుంటు న్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈటెల రాజేందర్‌కు ముదిరాజ్ సామాజిక వర్గం ఎంతవరకు పనిచేస్తుంది అనేది డిసెంబర్ 3న తేలనుంది.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మిరుదొడ్డి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అక్బర్ పేట భూంపల్లి మండలం పోతరెడ్డి పేట గ్రామ శివారులోని జాతీయ రహదారి పై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాళ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ (39) భూంపల్లి గ్రామంలోని వ్యవసాయ భూమి కౌలుకు తీసుకొని పనులు చేస్తున్నారు. రోజు మాదిరిగానే పనులు ముగించుకొని భూంపల్లి నుంచి పోతారెడ్డిపేట గ్రామం మీదుగా ద్విచక్ర వాహనంపై తననివాసానికి వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో శ్రీనివాస్ అక్కడిక క్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏస్ఐ భువనేశ్వర్ రావు తెలిపారు.



బీజేపీ డకౌట్, కాంగ్రెస్‌కు డిపాజిట్లు దక్కవు

- రోడ్ షోలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-మర్కుక్

బీజేపీ డకౌట్ అవుతుందని, కాంగ్రెస్‌కు డిపాజిట్లు దక్కవని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్ ప్రధాన కూడలిలో రోడ్డు షోను బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన, మర్కుక్ బీఆర్ఎస్ మండల సమన్వయ కో ఆర్డినేటర్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై బూతులు మాట్లాడుతున్న వాళ్ళకు 30న పోలింగ్ బూతులలో బీఆర్ఎస్‌కి ఓటు వేసి బుద్ధి చెప్పాలన్నారు. రానున్న రోజుల్లో సౌభాగ్యలక్ష్మీ పథకం ద్వారా అర్హులైన పేద మహిళలకు నెల నెల రూ.3వేలు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం కాశిరెడ్డిపల్లి బీజేపీ నాయకులు హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైసీపీ మంద బాల్‌రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సాయిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ, వంటి మామిడి మార్కెట్ కమిటి డైరెక్టర్లు బబ్బూరి రాందాస్ గౌడ్, ప్రవీణ్ చారి, మాదవరెడ్డి, కో అప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్, బట్టు శ్రీనివాస్, నాయకులు మేకల కనకయ్య, పిట్ల సత్యనారాయణ, సుగుణాకర్ రెడ్డి, సాయిని మహేష్, అజయ్ రెడ్డి తదితరులున్నారు.

ఎన్నికల తరువాత అందరికి సన్నబియ్యం

నవతెలంగాణ-జగదేవపూర్

నియోజకవర్గం ప్రజలు అదృష్టవంతులని కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేసే అదృష్టం మీవంతుకు వచ్చిందని మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ



తెల్లవారి లేవగానే మా అక్కచెల్లెళ్ళు, అమ్మలు అందరు తాగే నీటి బిందెల్లో కేసీఆర్ ముఖాన్ని చూస్తున్నారన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఇప్పటికీ ప్రజల కష్టాలు తీరలేదన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించిన పాపానికి రైతులు కంటనీరు పెట్టుకుంటున్నారన్నారు. కేసీఆర్ వల్ల ఇక్కడ రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కరోనా కష్టకాలంలో మీ వెంట నడిచిన నాయకులు గులాబీ నాయకులని గుర్తు చేశారు. ఏ ఒక్క నాయకుడైన వచ్చి ప్రజలను పలకరించిన పాపాన పోలేదని ఎన్నికలు రాగానే తరలి వస్తు హామీలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అందివ్వడం లేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కూడా ఈ సంక్షేమ పథకాలు అందించడం లేదన్నారు. వేరే రాష్ట్రాల్లో అమలు చేయని పథకాలు తెలంగాణలో ఎలా నెరవేరుస్తారన్నారు. ప్రజలు ఇప్పటికైనా గమనించి కేసీఆర్‌కే తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- రాయపోల్

రాష్ట్రంలో జరిగే సాధారణ ఎన్నికలలో గెలిచేది బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆర్ అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునందన్ రావు ఎమ్మెల్యేగా గెలుపొందిన మూడు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా బీఆర్ఎస్ నాయకులే పనిచేయకుండా అడ్డుకుంటున్నారని



అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ అంటేనే నమ్మకం భరోసా. మ్యానిఫెస్టోలో పెట్టని పథకాలను కూడా అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. కళ్యాణ లక్ష్మి, రైతు బంధు,పెన్షన్, రైతు బీమా, మిషన్ భగీరథ, ప్రాజెక్టులు ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పాము చేసామా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ 42 పేజీల మ్యానిఫెస్టోను ప్రకటించిందని, అది 420 మ్యానిఫెస్టో అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో తిరుగుతూ 10 హెచ్పి మోటార్లు ఉంటే మూడు గంటల కరెంటు సరిపోతుందని, తెలంగాణ రాష్ట్రంలో 10 హెచ్పి మోటర్ ఉపయోగించే రైతు ఎవరైనా ఉన్నారా? ఎవరి కొనిస్తారు? వాళ్ళ తాత కొనిస్తారా అని ప్రశ్నించారు. వ్యవసాయం మీద అవగాహన లేని కాంగ్రెస్ నాయకులకు ఓటేసి 24 గంటల కరెంటు వద్దని మూడు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా అని ఆలోచించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలంటూ ప్రజలను ఆగం పట్టిస్తున్నారని ఆరు గ్యారంటీలు దేవుడేరుగు గాని ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి మాత్రం గ్యారెంటీ అన్నారు. గతంలో బీజేపికి ఓటు వేసి మోసపోయామని మళ్లీ కాంగ్రెస్, బీజేపి పార్టీలు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి,జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి, రైతుబంధు మండలాధ్యక్షులు మున్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి, సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, నాయకులు ఇప్ప దయాకర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంపద పెంచి పేదలకు పంచిన కేసీఆర్

- కుకునూరు పల్లి ఎన్నికల సభలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-కొండపాక

తెలంగాణ రాష్ట్రంలో సంపాదన పెంచి పేదలకు పంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. కల్లబొల్లి మాటలు చెబుతూ ఎన్నికల ముందు వచ్చే ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కేసీఆర్ రాకతో గజ్వేల్ దశ దిశ మారిందని, ప్రజల బతుకులు మారాయన్నారు. దశాబ్ద కాలం నుంచి లీడర్లు మారారు కానీ బతుకులు మారలేదన్నారు. కేసీఆర్ వచ్చిన తర్వాతనే ఈ ప్రాంత అభివృద్ధి జరిగిందన్నారు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ వారి అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేశారన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీటి సరఫరాతో మహిళల గోడుగోస తీరాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదని డకౌట్ కావడం ఖాయన్నారు. కాంగ్రెస్ వాళ్ళు వస్తే కరెంటు రాదని కర్ణాటక చూస్తుంటే అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో



ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాపరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ డైరెక్టర్ కోలా భారత జాగృతి ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్, కుకునూరు పల్లి సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, లకుడారం సర్పంచ్ కనకవ్వ ఐలయ్య పిఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, రాగల దుర్గయ్య కాచం నవీన్ పాల్గొన్నారు.

నిరుద్యోగంతో యువత కొట్టుమిట్టాడుతుంటే సంతోషమా

- నిరుద్యోగ బస్సుయాత్రలో జేఏసీ నాయకుడు మండలాపురం ఈశ్వర్

నవతెలంగాణ-బెజ్జంకి

ఉన్నత చదువులు చదివిన యువత నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతుంటే, నిరుద్యోగ కుటుంబంలోని వృద్ధులు ఆసరా పెన్షన్లు తీసుకొని ఆరకోర జీవనం గడపడం సంతోషమా అని ఉస్మానియా విశ్వవిద్యాలయ నిరుద్యోగ జేఏసీ నాయకుడు మండలాపురం ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉస్మానియా విశ్వవిద్యాలయ నిరుద్యోగ జేఏసీ చైతన్య బస్సు యాత్ర మండలానికి చేరుకోగా మానకొండూర్ నియోజకవర్గ యువజన ఉపాధ్య క్షులు శానకొండ శ్రావణ్, మండల కాంగ్రెస్ నాయకులు మానాల రవి, బోనగం రాజేశంలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ నాయకుడు ఈశ్వర్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనార్థం తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను తుంగలో తొక్కి లక్ష ఉద్యోగాల కల్పన పేరుతో



మోసం చేసి యువత జీవితాలను ఆగం చేశారన్నారు. అనంతరం ఉస్మానియ నిరుద్యోగ చైతన్య బస్సు యాత్ర జేఏసీ నాయకులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

హరీశ్‌రావుని భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-చిన్నకోడూరు



బీఆర్ఎస్ అభ్యర్థి హరీశ్‌రావుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, ఎంపిపి మాణిక్య రెడ్డి కోరారు. శుక్రవారం చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామంలో సిద్దిపేట శాసన సభ బిఆర్ఎస్ అభ్యర్థి హరీశ్‌రావు పక్షాన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి తూట్లు పొడిచే జాతీయ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేయొద్దని వారి మాటలు నమ్మి మోసపోవద్దని, జన హృదయ నేత జనం మెచ్చిన నాయకుడు హరీశ్‌రావుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్ పర్సన్ కొండం వనిత, ఎంపీపీ ఉపాధ్యక్షులు పాపయ్య, డీసీసీబీ డైరెక్టర్ రామచంద్రం, గ్రామ సర్పంచ్ బట్టు లింగం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, పీఏసీఎస్ చైర్మన్లు సదానందం, కనకరాజు, ఎంపిటిసి సాయన్న పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



కారు గుర్తుకు ఓటేసి మరోసారి అభివృద్ధికి పట్టం కట్టాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని ఇంటింటి ప్రచారం చేపట్టారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను గెలిపించాలన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి కావాలంటే ఎమ్మెల్యే సతీష్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



బీఆర్ఎస్ వ్యవస్థాపకుల్లో ముఖ్యులు రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంతారావు జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం పొట్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

సదరు ఉత్సవానికి మంత్రికి ఆహ్వానం

నవతెలంగాణ-సిద్దిపేట



ఈ నెల 19న జరిగే సదరు ఉత్సవానికి మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించామని యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు పయ్యావుల ఎల్లం యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, నాయకులు తెల్జీరి శ్రీనివాస్ యాదవ్, కాటుక నరసింహులు యాదవ్, శ్రీకాంత్ యాదవ్, పయ్యావుల సందీప్ యాదవ్, పత్రి మహేష్ యాదవ్, సాగర్‌యాదవ్, నూకల ప్రశాంత్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాఆశీర్వాద సభను జయప్రదం చేయాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాలలో శనివారం జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. చేర్యాల మండల కేంద్రంలో నిర్వహించే ఆశీర్వాద సభా స్థలాన్ని శుక్రవారం ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎమ్మెల్యే రైతు బంధు సమితి చైర్మన్ డాక్టర్ తాటికొండ రాజయ్య, స్థానిక నాయకులతో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనగామలో సీఎం కేసీఆర్ సభ జరిగినా, ఈ ప్రాంత వాసుల కోరిక మేరకు శనివారం మండల కేంద్రానికి కేసీఆర్ మధ్యాహ్నం 3 గంటలకు వస్తున్నారని తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

ఐకేపీ ధాన్యం కొనుగోళ్లలో సీఏలదే ఇష్టారాజ్యం

నవతెలంగాణ-అక్కన్నపేట: మండలంలో ప్రారంభమైన ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో గందరగోళం జరుగుతోందని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయా ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సీఏలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు ఓ న్యాయం, తమ సంఘం సభ్యులకు ఓ న్యాయంగా వ్యవహరించడం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతకపేట కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి అమ్మాల్సిన వరిధాన్యాన్ని సీఏ, పక్కన ఉన్న గ్రామానికి చెందిన ధాన్యాన్ని నేరుగా వారి కల్లం నుంచి మిల్లులకు తరలించి అమ్ముకున్నారని, సీఏలు కొందరు మిల్లర్లతో కుమ్మక్కై కటింగ్‌లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ధాన్యాన్ని మిల్లుకు తరలించారనే విషయంపై ఏఈఓ విచారణ చేయగా నిజమేనని ఒప్పుకున్నారని రైతులు తెలిపారు. అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మానవత్వంతో చేయూతను అందించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి: నిరుపేద కుటుంబాలకు మానవత్వంతో చేయూతను అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన భూంపల్లి కళ్యాణి వివాహానికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సాథక్ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు కుమార్, సీనియర్ నాయకులు గొల్ల రాములు, అంజిరెడ్డి, సుకురి లింగం బైరయ్య రమేష్, రాములు, మల్లయ్య పాల్గొన్నారు.

కొమ్మూరి ప్రతాప్ రెడ్డి విజయం ఖాయం



నవతెలంగాణ-మద్దూరు

జనగామ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొమ్మూరి ప్రతాపరెడ్డి విజయం ఖాయమని సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ అలీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలే కొమ్మూరి ప్రతాపరెడ్డిని గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండి ఆరిఫ్, నాయకులు బూరుగు రాజు, తాజ్ మహమ్మద్, ఎండి పసి అహ్మద్, నీరటి కిషోర్, ఎండి నవీద్, లక్కపల్లి సత్యనారాయణ, గొట్టె పరమేశ్వర్, చిలుక పరిషరాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సర్పంచ్ దామ రంచ ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి ఏటిగడ్డ కిష్టాపూర్ సర్పంచ్ నివాసంలో ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

సిద్దిపేట ప్రజలే హరీశ్‌రావుకు బలం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట ప్రజలే తన బలంగా, తన కుటుంబంగా భావించే గొప్ప నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి హరీశ్‌రావు అని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, 23వ వార్డ్ కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ అన్నారు. పట్టణంలోని 23, 24వ వార్డుల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాన్ని కనీవినీ ఎరగని స్థాయికి అభివృద్ధి చేసింది హరీశ్‌రావుయేనని, పట్టణం ఎప్పుడైనా ఇంత అభివృద్ధి చెందుతుందని అనుకున్నామా అని అన్నారు. మంత్రి హరీశ్‌రావు చేసిన అభివృద్ధిపై ప్రచురించిన కరపత్రాలు, పుస్తకాలను ప్రజలకు అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు మిద్దెరవి, నాగేందర్, కర్ణాకర్, మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మకండి



నవతెలంగాణ-గజ్వేల్

బీజేపీ కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని వర్గల్ మండలం నాచారం బెస్పల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, స్థానిక కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి అన్నారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఏడో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే, బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఓట్ల సమయంలో మాత్రమే నియోజకవర్గం గుర్తుకువస్తుందన్నారు. ఓట్లు ఉన్నప్పుడే ఆ పార్టీల నాయకులు కనిపిస్తారని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నిత్యం

హరీశ్‌రావుకు లక్షన్నర మెజారిటీ ఖాయం



నవతెలంగాణ-నంగునూరు

మంత్రి హరీశ్‌రావుకి లక్షన్నర మెజార్టీ ఖాయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గట్లమ్యాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, వైస్ ఎంపీపీ కర్ణకంటి రేణుక వేణుగోపాల్, సర్పంచ్ తిప్పని రమేష్, ఉపసర్పంచ్ అన్నాసు ప్రకాష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, నాయకులు కిష్టారెడ్డి, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, దువ్వల మల్లయ్య, రాగుల సారయ్య, రమేష్‌గౌడ్, మహిపాల్ రెడ్డి, ఓజాలు, బాలమల్లు, వీర్యానాయక్, ఎర్రబాబు, శ్రీకాంత్ యాదవ్, జయరాములు, గోవిందారం రవి, పురేందర్, రాములమ్మ పాల్గొన్నారు.

ఇంటింటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రచారం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే చేసే సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించామన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలన్నారు. సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, గ్రామ శాఖ అధ్యక్షులు చెవిటి మహేష్, పీఏసీఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, నాయకులు సుర్ల ఐలయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గాలకు ప్రిసైడింగ్ అధికారుల కేటాయింపు



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని 5061 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అదర్ ప్రిసైడింగ్ ఆఫీసర్ల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎలక్షన్స్ అబ్జర్వర్స్ సమక్షంలో ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సిద్దిపేట నియోజకవర్గానికి 327 మంది ప్రిసైడింగ్, 327 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్, 655 మంది అదర్ ప్రిసైడింగ్ అధికారులను కేటాయించారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి 158 ప్రిసైడింగ్, 158 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్, 316 అదర్ ప్రిసైడింగ్ అధికారులను, దుబ్బాక నియోజకవర్గానికి 237 ప్రిసైడింగ్, 237 అసిస్టెంట్ ప్రిసైడింగ్, 475 అదర్ ప్రిసైడింగ్ అధికారులను కేటాయించారు. గజ్వేల్ నియోజకవర్గానికి 313 ప్రిసైడింగ్, 313 అసిస్టెంట్ ప్రిసైడింగ్, 628 అదర్ ప్రిసైడింగ్ అధికారులు, మానకొండూరు నియోజకవర్గం 50 ప్రిసైడింగ్, 50 అసిస్టెంట్ ప్రిసైడింగ్, 100 అదర్ ప్రిసైడింగ్ అధికారులను కేటాయించారు. జనగం నియోజకవర్గానికి 122 ప్రిసైడింగ్, 122 అసిస్టెంట్ ప్రిసైడింగ్, 244 అదర్ ప్రిసైడింగ్ అధికారులను రెండో రాండమైజేషన్ ద్వారా కేటాయించారని కలెక్టర్ తెలిపారు. రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో జనరల్ అబ్జర్వర్ జయ శ్రీ, ఎస్. భోజ్, జనరల్ అబ్జర్వర్ మన్మోహన్ ప్రసాద్, అబ్జర్వర్ సోనమ్ టెన్జింగ్ భూటియా, వ్యయ పరిశీలకులు ఎ. వెంకటేష్ బాబులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు లక్ష మెజార్టీ తీసుకొస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ చందనా రవీందర్ అన్నారు. శుక్రవారం 11వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్‌లకు చోటు లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్షలకు డిపాజిట్లు కూడా రావని సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ వస్తుందన్నారు.

బీఆర్ఎస్‌కి ఓటు వేసిఅభివృద్ధికి పట్టం కట్టాలి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ఎన్నికలలో బీఆర్ఎస్‌కి ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రచారంలో భాగంగా శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం కిష్టసాగర్ బూరుగుపల్లి ఎన్సాన్‌పల్లి గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్‌కు మహిళలు మంగళహారతులతో ఆటపాటలతో స్వాగతం పలికారు. గ్రామంలో మహిళలు స్థానిక సమస్యలపై అడగగా ఎన్నికలు అయిపోగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సుడా చైర్మన్ వెంట ఆయా గ్రామాల సర్పంచ్‌లు రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ ఎల్లం, కిష్ట సాగర్ సర్పంచ్ రాజయ్య, బూరుగుపల్లి సర్పంచ్ కమలాకర్ రావు, ఎంపీపీ సవిత ప్రవీణ్ రెడ్డి, ఎంపీటీసీలు మమత యాదగిరి, స్రవంతి ప్రశాంత్, బీఆర్ఎస్ మహిళా అర్బన్ శాఖ అధ్యక్షులు కంది చంద్రకళ, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, నాయకులు లక్కర్స్ లింగం, లక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ కృషితోనే అభివృద్ధి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కేసీఆర్ కృషితోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని బూత్ 136, 139, 140ల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మహిళా అధ్యక్షురాలు అనసూయ, సంధ్య, మాజీ వైస్ ఎంపీపీ పులి బాలచంద్రం, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంపత్, శ్రవణ్, టింకు, వెంకట్, లింగం పాల్గొన్నారు.

సిద్దిపేటకు, సిద్దిపేట ప్రజలకు మంచి గుర్తింపు ఉంది

- **అభివృద్ధి చేసిన హరీశ్‌రావుకే మద్దతు ఇవ్వాలి**



నవ తెలంగాణ-సిద్దిపేట

ఎన్నికలప్పుడు కనపడే వాళ్లు కాదు, ఎల్లప్పుడూ మన కళ్ళముందు ఉండే నాయకులు, అభివృద్ధి చేసిన హరీశ్‌రావుకే మద్దతు ఇవ్వాలని కౌన్సిలర్ కొండం కవిత సంపత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని టిహెచ్ఆర్ నగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష యాభై వేల మెజార్టీ వచ్చే విధంగా మంత్రి హరీశ్ రావుకు అందరం అండగా ఉండి ఓటేద్దామన్నారు. సిద్దిపేట రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని అందుకు కారకులు మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో సిద్దిపేటకు, సిద్దిపేట ప్రజలకు ఒక మంచి గుర్తింపు వచ్చిందని, మెజార్టీలో కూడా హరీశ్‌రావు రాష్ట్రంలో ముందు ఉన్నారని, అదే కొనసాగింపును ఇప్పుడు కూడా ఎన్నికల్లో ఇద్దామన్నారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రానికి చెందిన గుంటి రేణుక ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందారు. శుక్రవారం బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి పిల్లల పేరుమీద రూ.1లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు ఆర్థిక సాయాన్ని అందజేశారు. సీనియర్ నాయకులు మాధవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సాయిని మహేష్, మొర్సు శ్రీనివాస్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, రాజు, బుల్లె మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ హామీలు నీటిమూటలే



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్, బీజేపీ హామీలు నీటిమూటలే అని, మ్యానిఫెస్టోను నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బీఆర్ఎస్‌ది మాత్రమేనని ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ మల్లేశం బీఆర్ఎస్ అధ్యక్షులు బెండ మధు అన్నారు. శుక్రవారం మండలంలోని దిలాల్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువులు నాటకాలు రాబోయే 14 రోజుల పాటు నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండాలన్నారు. బంగ్లా వెంకటాపూర్ గ్రామం నుంచి 50 మంది బీజేపీ నాయకులు చిగురు కృష్ణ చిగురు స్వామి, చిగురు చిన్నకృష్ణ, నర్సింలు, జాలిగామ బ్యాగరి, మల్లేశం, చాకలి రాజు, తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ప్యాక్స్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, వైస్ఎంపీపీ కృష్ణా, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, సర్పంచ్ దివ్య దయాకర్‌రెడ్డి, మండల సభ్యులు వెంకట్ నర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పండారి రవీందర్‌రావు, చంద్రమోహన్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, నాయకులు రమేష్‌గౌడ్, సర్పంచ్ బాపిరెడ్డి, డైరెక్టర్ నర్సింలు, శివకుమార్, మోహన్‌బాబు, రవీందర్‌గౌడ్, సాజిద్ పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు వేస్తే దేశం అధోగతి



నవతెలంగాణ-గజ్వేల్

బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓట్లు వేస్తే దేశం అధోగతి పాలవుతుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. శుక్రవారం పట్టణంలో కేసీఆర్ విజయం కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా రాదన్నారు. గజ్వేల్‌లో ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి చూసి ప్రజలు లక్ష మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపిస్తున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజలను నమ్మేస్థితిలో లేరన్నారు. ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మర్కుంటి వరలక్ష్మి కనకయ్య, అర్చన శివకుమార్, శ్యామల మల్లేష్ యాదవ్, రజిత గౌడ్, కూరాకుల శ్రీనివాస్, మామిడి విద్య రాణి శ్రీధర్, రహిముద్దీన్, గంగిశెట్టి చందన రవీందర్, అత్తిలి శ్రీనివాస్, సహిన సమీర్, అల్వాల బాలేష్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, లక్ష్మి కిషన్ రెడ్డి, గుంటుకు శిరీష రాజు, గోపాల్ రెడ్డి ఉన్నారు.

అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటేయండి

నవతెలంగాణ-గుమ్మడిదల

విద్యా, వైద్యం, వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని.. పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ



శ్రేణులు శువ్రారం శుక్రవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. గుమ్మడిదల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టి.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. దేశ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ చరిత్ర తిరగరాయనున్నదని.. ధీమా వ్యక్తం చేశారు. హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Declaration aboutcriminalcases

(As perthe judgmentdated 25” September, 2018, of Hon b’ le Supreme Court on WP (Civil No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : KATA SRINIVAS GOUD

Name of Political party: INDIAN NATIONAL CONGRESS (Independent candidate should write “Independent” here)

Name of Election: TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY - 2023

*Name of Constituency: 40 - PATANCHERU

I Kata srinivas Goud (name of candidate), a candidate for the above mentione d election declate for public information the following datails about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No. and date	Status of Case	Secton (s) of Acts conserned and brief description of offence (s)
1	JFCM SANGA REDDY	141/2016 PS RAM-CHAND RAPURAN	PENDING	447,427,506 of IPC TRESS PASSING
2	JFCM SANGA REDDY	139/2016 PS RAM-CHANDRAPURAN	PENDING	323, 504 of IPC 3(1) (r) (s) SC ST-POA ACT 2015 VOLUNTARILY CAUSING HURT
3	JFCM SANGA REDDY	154/2017 PS RAM-CHAND R APURAN	PENDING	408 & 420 IPC ALLEGED THAT CRIMINAL BRANCH OF TRUCT
4	PDM Court SANGAEDDY	396/2018 PS AMEENPUR	PENDING	188 of IPC DISOBEDIENCETOORDER DULYP ROMULGATED-BY PUBLIC SERVANT
5	Addl JFCM	163/2018 PS BDL BHANUR	PENDING	188 OF IPC DISOBEDIE NCE TO ORDER DULY PROMULGA TED BY PUBLIC SERVANT
6	Mobile Court, SANGAREDDY	61/2020 PS JINNARAM	PENDING	188 & 341 OF IPC WRONG RESTRAINT
7	Addl. JFCM SANGAREDDY	CC/3398/2021 PS RAMA CHANDRAP URAM	PENDING	324,504,506 R/W 34 IPC VOLUNTA RILY CAUSING HURT
8	PDM SANGAR EDDY	116/2021 PS AMEENPUR	PENDING	448, 363, 323, 506 R/W 34 IPC VOLUNTARILY CAUSING HURT
9	Addl. JFCM SANGAREDDY	CC/705/2023 PS PATANCHERU	PENDING	143, 149, 186 & 341 IPC JOINING UNLAWFUL ASSEMBLY
10	PDM SANGAR EDDY	334/2022 PS AMEENPUR	PENDING	447,427, 504,506 TRESS PASSING
11	Addl. JFCM SANGAREDDY	373/2023 PS AMEENPUR	PENDING	186, 188 & 341, IPC WRONG RESTRAINT
12	Addl. JFCM SANGAREDDY	387/2023 PS AMEENPUR	PENDING	186,188 & 341 IPC WRONG RESTRAINT
13	Addl. JFCM SANGAREDDY	CC 1041/2023 MOBILE COURT	PENDING	186, 188 & 341, IPC WRONG RESTRAINT

(B) Detail about cases of conviction for criminal offences

SI.No	Name of the Court & date (s) of order(s)	Description of offence (s) & punci shment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
4	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
5	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
6	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
7	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
8	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
9	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
10	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
11	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
12	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
13	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

రాష్ట్రానికి కేసీఆర్ 1 అందోల్‌లో చంటి

- 50 ఏండ్లలో కాంగ్రెస్ చేయని పనులు.. పదేండ్లలో కేసీఆర్ చేశారు
- మైనార్టీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం
- జోగిపేట మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర హౌం మంత్రి మహమూద్ అలీ



నవతెలంగాణ-జోగిపేట

సీఎం కేసీఆర్ రాష్ట్రానికి నెంబర్ 1 అయితే.. అందోల్ నియోజకవర్గంలో చంటి క్రాంతి కిరణ్ నెంబర్ 1 అని రాష్ట్ర హౌం మంత్రి మహమూద్ అలీ అన్నారు. జోగిపేట వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన అందోల్ నియోజకవర్గం మైనార్టీల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అందోల్ టైగర్ క్రాంతి కిరణ్ గెలుపు ఖాయమని, భారీ మెజారితో గెలిపిస్తారని నమ్ముతున్నానన్నారు. అందోల్ లో క్రాంతి కిరణ్ గెలిస్తే కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అయినట్టే అని ధీమా వ్యక్తం చేశారు. అయిదేండ్లకు ఓసారి వచ్చే లీడర్ కావాలో.. స్థానికంగా ఉండే క్రాంతి కిరణ్ కావాలో నిర్ణయించుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికార దాహంతో ఎదురుచూస్తోందని.. పొరపాటున నమ్మితే మోసపోతారన్నారు. 50 ఏండ్ల పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయని పనులను.. పదేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ చేసి చూయించారన్నారు. నేడు అభివృద్ధిలో తెలంగాణ దేశంలోలోనే నెంబర్ వన్ గా నిలిచిం దన్నారు. తెలంగాణ వచ్చాక 204 మైనారిటీ గురుకు లాలు నిర్మించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ వచ్చాక ఇమామ్‌లకు వేతనాలు ఇచ్చి గౌరవించారని, షాది ముబారక్ పథకం కింద ఎంతోమందికి ఆర్థిక సాయం చేశారన్నారు. కాంగ్రెస్‌లో.. వాళ్ళకు వాళ్ల గొడవలు పరిష్కరించు కోవడానికే సమయం లేదని.. ఇంకా ప్రజా సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్‌ను మరోసారి గెలిపిస్తే.. బృహత్కర పథకాలు అమలు చేయబోతున్నారన్నారు.

ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. ఆందోల్‌లో మైనారిటీ అభివృద్ధి కోసం మౌలిక వసతులు కల్పించానన్నారు. మైనార్టీల సంక్షేమ కోసం పాటుపడిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో తెలంగాణలోని మైనార్టీల జీవన స్థితిగతుల్లో మార్పులు వచ్చాయన్నారు. రాష్ట్రం లోని అన్ని గ్రామాల్లోని మైనారిటీ వాడలు అభివృద్ధి చెందాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక.. తెలంగాణ లో కుల మతాల గొడవలు, కర్ఫ్యూలు లేవన్నారు. నియోజకవర్గంలోని మైనారిటీల వీధుల్లో మౌలిక వస్తువులు కల్పించి సీసీరోడ్లు, డ్రయినే జీలు నిర్మించామన్నారు. కాబట్టి మరోమారు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టీపీసీ చైర్మెన్ మఠం బిక్షపతి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్‌రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, మైనార్టీ నాయకులు అర్ఫత్, లాయక్, ఫైజల్, ఇమ్రాన్ పటేల్, రఫిక్, ఖలీల్, జుబేర్, కాజా పాషా, గోరే, ఇమ్రాన్ ఖాన్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.



కూలికి పిలిచారు.. కూలీ డబ్బులు ఇవ్వలేదు

బీజేపీ ఎన్నికల ప్రచారంలో అంసానిపల్లి మహిళల నిలదీత

నవతెలంగాణ-కొల్చారం

ప్రచారానికి వస్తే రోజుకు రూ.600 ఇస్తామని బీజేపీ నాయకులు పిలిచి.. తీరా వచ్చాక వద్దు పొమ్మంటున్నారని మండలంలోని అంసానిపల్లి గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఆరోపించారు. కొల్చారం మండలంలోని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రగొళ్ల మురళీదర్ యాదవ్ కొల్చారం మండలంలోని దుంపలకుంట, యెనగండ్ల, వై మాందాపూర్, కోనాపూర్, పైతర, రంగంపేట గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటగా యెనగండ్ల గ్రామానికి ప్రచారం చేరుకోగా.. ప్రచారం కోసం 20 మంది మహిళలను యనగండ్ల గ్రామానికి రమ్మని అంసానిపల్లి నుంచి పిలిచారని దీంతో మహిళలు ఎన్నికల ప్రచారం కోసం యనగండ్ల గ్రామానికి చేరుకున్నారు. తీరా ఎన్నికల ప్రచారానికి వచ్చాక వద్దు వెళ్లి పొమ్మంటూ బీజేపీ నాయకులు మహిళలకు తెలపడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో బీజేపీ అభ్యర్థి మురళీధర్ యాదవ్ ప్రచారాన్ని సైతం అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో మహిళలను కొందరు బీజేపీ నాయకులు శాంతింపజేశారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ జెడ్పీటీసీ



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి బీఆర్ఎస్ జెడ్పీటీసీ పత్రి అపర్ణ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోనికి దామోదర సాదరంగా స్వాగతించారు. అదేవిధంగా గౌతాపూర్, దుద్యాల, పల్వాట్ల, మేడికుంద, పోతుల బొగుడ, పాలడుగు, షాద్నగర్, వట్పల్లి, పుల్కల్ మండలంలోని ఎస్ ఇటిక్యాల, బస్వాపూర్, రేగోడు మండలంలోని గ్రామాల నుంచి భారీగా కాంగ్రెస్‌లో చేరారు. సాయిపేట, వట్‌పల్లి, నాగులపల్లి, పాల్వాట్ల గ్రామాల్లో దామోదర రాజనర్సింహ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం వట్‌పల్లి చౌరస్తా నుంచి ఆర్ఎస్ ఫంక్షన్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ జోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్వెల్లి సంగమేశ్వర్, ఉమ్మడి రేగోడు మండల మాజీ జెడ్పీటీసీ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో అదృశ్యం.. కామారెడ్డిలో గుర్తింపు

అప్పుల బాధలు తాళలేక వ్యక్తి అదృశ్యం

మూడు గంటల్లో కేసు చేధించిన జోగిపేట ఎస్సై

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేటకు చెందిన ఓ వ్యక్తి అప్పుల బాధలు తాళలేక ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న జోగిపేట ఎస్సై.. మూడు గంటల్లోనే కేసును చేధించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. స్థానికంగా నివాసముండే సుమన్ స్కూటర్‌లు బాగు చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. అయితే అప్పుల బాధలు ఎక్కువ అవడంతో.. గురువారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఉద్దేశపూర్వకంగానే జోగిపేటను విడిచి ఎక్కడికో వెళ్లిపోయాడు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేశాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో అతడి భార్య వీణ కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది.

మరోవైపు ఫైజాబాద్‌కు చెందిన నర్సింహారెడ్డికి ఒక ద్విచక్రవాహనికి సంబంధించిన డబ్బుల విషయమై శుక్రవారం ఉదయం 9.05 గంటల ప్రాంతంలో సుమన్ తన నెంబర్ నుంచి కాకుండా.. వేరొక ఫోన్‌తో కాల్ చేశాడు. ఈ నేపథ్యంలో నర్సింహారెడ్డి జోగిపేటలోని సుమన్ వర్క్‌షాప్ వద్దకు వచ్చాడు. అక్కడ షాపు బంద్ ఉండడంతో చుట్టు పక్కన ఆరా తీయగా.. నిన్నటి నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులంతా స్టేషన్‌లో ఉన్నారని తెలిసింది. దీంతో అతడు హుటాహుటినా స్టేషన్‌కు వెళ్లాడు. తనకు సుమన్ కొత్త నెంబర్‌తో ఫోన్ చేశాడని ఎస్సై అరుణ్‌కుమార్‌కు తెలిపాడు. ఎస్సై తన ఫోన్‌లో అందుబాటులో ఉన్న యాప్ ద్వారా సుమన్ ఉన్న ప్రదేశాన్ని గుర్తించి లోకేషన్ మ్యాప్‌ను భాదితుల ఫోన్‌కు ఇచ్చారు. కామారెడ్డి ప్రాంతంలో అతడు ఉన్నట్లుగా మ్యాప్ చూయించడంతో భార్య, కుటుంబ సభ్యులు కారులో లోకేషన్ ఆధారంగా వెళ్లి సుమన్ ఆచూకీని కనుగొన్నారు. దీంతో కుటుంబ సభ్యులంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు. సకాలంలో ఎస్సై స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఎర్రజెండాతోనే ఉచిత విద్యా, వైద్యం

- ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) ఎజెండా
- సుత్తి కొడవలి సుక్క గుర్తుకే ఓటేయాలి
- సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఆ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం







నవతెలంగాణ-అమీన్‌పూర్,రామచంద్రాపురం, గుమ్మడిదల

ప్రజలకు ఉచిత విద్యా, వైద్యం అనేది కేవంలో ఎర్రజెండాతోనే సాధ్యమని.. కాబట్టి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పటాన్‌చెరు అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆ పార్టీ నాయకులు నియోజకవర్గం వ్యాప్తంగా శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే సీపీఐ(ఎం)కు ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని ప్రజలకు వివరించారు.

అమీన్‌పూర్, ఆర్సీపురంలో ఇంటింటి ప్రచారం..

అమీన్‌పూర్ మండలంలోని వడక్‌పల్లి, బొమ్మనుకుంట, జానకంపేట తదితర గ్రామాల్లో సీపీఐ(ఎం) శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూలీలను, రైతులను, యువకులను, మహిళలను కలిసి.. సమస్యల గురించి వివరించారు. ఉచిత విద్యా, వైద్యం, నిరుద్యోగ సమస్యల పరిష్కారం, కూలీరేట్ల పెంపు, రైతులకు గిట్టుబాటు ధర కోసం సీపీఐ(ఎం) నిత్యం పోరాడుతున్నదన్నారు. కాబట్టి ఆ పార్టీ అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే.. అసెంబ్లీ ప్రజా గొంతుక అవుతారన్నారు. ఈ ప్రచారంలో పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు, పటాన్చెరు ఏరియా కార్యదర్శి నరసింహ రెడ్డి, అమీన్‌పూర్ మండల నాయకులు జార్జ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం పట్టణంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాగా కార్మిక వర్గం నుంచి సీపీఐ(ఎం) మల్లికార్జున్‌కు అభ్యర్థికి ఎంతగానో ఆదరణ లభిస్తున్నదన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగులకు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, బాబురావు, సురేష్, శ్రీధర్‌గౌడ్, చంద్రయ్య, శ్రీనివాస్, మహేష్, మైపాల్, కృష్ణ, లక్ష్మణ్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో కార్మికులకు కరపత్రాల పంపిణీ

గుమ్మడిదల మండల ఇన్‌చార్జ్ ఏ.మల్లేష్ పారిశ్రామిక ప్రాంతమైన బొంతపల్లి సాంపిస్టిన్ పరిశ్రమ కార్మికులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుమ్మడిదల ప్రాంత కర్షక, కార్మిక సమస్యలు ఎర్రజెండా సీపీఐ(ఎం)తోనే పరిష్కారం అవుతాయన్నారు. కాబట్టి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, నాగరాజు, ఎర్రజెండా సానుభూతిపరులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి.. అండగా నిలవండి



నవతెలంగాణ-మునిపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి.. ఆ పార్టీకి మరోమారు అండగా నిలవాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మునిపల్లి మండలంలోని తాటిపల్లి, పిల్లోడి, మన్సాన్‌పల్లి, మేళాసంఘం, మొద్దుంపల్లి, గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మొదటగా తాటిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార రథం పై రోడ్ షోలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, మద్దతు ధరతో రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. ఒకప్పుడు దండగా అని భావించిన వ్యవసాయం నేడు పండగుగా మారిందన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. పిల్లోడి గ్రామంలో ప్రచారాన్ని అడ్డగించేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలకు బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య వాదోపవాదాలు చేసుకున్నాయి. పోలీసులు జోక్యం చేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. ఓటు అడిగే హక్కు భారత రాజ్యాంగం ప్రతీ ఒక్కరికి కల్పించిందని.. కానీ కాని కాంగ్రెస్ వాళ్లు రౌడీయిజం చేస్తున్నారన్నారు. పిల్లోడి గ్రామ అభివృద్ధికి యాబై లక్షలు మంజూరు చేశానని, గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ ఉండడం వల్లే గ్రామాభివృద్ధి చెందలేదని.. గ్రామానికి మంజూరైన డబ్బులను గ్రామాభివృద్ధికి వాడలేదన్నారు. ఇప్పటికైనా వారి మోసపూరితమైన హామీలను గ్రహించి బీఆర్ఎస్‌కు ఓటు వేసి వారికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి, రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శశి కుమార్, ఉపాధ్యక్షుడు గడ్డం భాస్కర్, సీనియర్ నాయకులు అల్లం నవాజ్ రెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



'కాంగ్రెస్' గెలిపించండి..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని జూకల్‌తాండా హనుమంతరావు పేట్, మద్వార్, లింగనాయక పల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీ సురేష్ శెట్కార్, రాములు నాయక్ మాజీ ఎమ్మెల్సీతో కలిసి ప్రచారాన్ని చేశారు. 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ.. చేయి గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలా ధ్యక్షుడు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివరాథోడ్, సర్పంచ్ వినయ్, మల్లప్ప, మలిశెట్టి యాదవ్, అల్కారి సత్యనారాయణ మాజీ ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు



దామోదర గెలుపు కోసం కూతురు ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-పుల్కల్

ఆందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం ఆయన కూతురు త్రిష పుల్కల్ ఉమ్మడి మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నది. అందులో భాగంగా శుక్రవారం మండల ంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. తాండాల్లోకి వెళ్లి గిరిజన మహిళలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదేండ్ల క్రితం తన తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన పనులే నేటికి గుర్తుండిపోయేలా ఉన్నాయన్నారు. పదేండ్ల పాల నలో బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదన్నారు. పుల్కల్ ఉమ్మడి మండలం అభివృద్ధి చెందాలంటే అది కేవలం తన తండ్రి దామోదర్ రాజనర్సింహ వస్తేనే జరుగుతుందన్నారు. కాబట్టి చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో తన తండ్రిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార ంలో చౌటకూరు మండలాధ్యక్షులు నత్తి దశరథ్, పుల్కల్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఎస్పీలోకి కొడకంచి మాజీ సర్పంచ్

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని కొడకంచి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్ బృందం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి.. నీలం మధు సమక్షంలో బీఎస్పీ కండువా కప్పుకున్నది. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. బహుజన ఆత్మగౌరవ నినాదంతో ముందుకు వెళుతున్న తనకు స్వచ్ఛందంగా మద్దతిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు ఎంపీ మాణిక్ రావు, కొరివి రాము, దుబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

నామినేషన్లలో జోష్..
ప్రచారంలో తుస్స్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గానికి 22 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే అందులో అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్‌లు మాత్రమే ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. మిగిలిన నామినేషన్లలో కొందరు స్వతంత్రులు ఉండగా.. గుర్తులు కేటాయించకపోవడంతో కొన్ని రోజులపాటు వారు ప్రచారానికి దూరంగా ఉన్నారు. అయితే అందరికీ గుర్తులు కేటాయింపు పూర్తైనప్పటికీ వారు ప్రచారాన్ని మాత్రం చేయటం లేదు. చెరకు రైతుల పక్షాన నిమ్జ్ భూభాదిత పోరాట సంఘం నాయకులు ఆశప్ప.. న్యాల్కల్ మండలంలోని మామిడ్గి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఎక్కడా ప్రచారం నిర్వహించలేదు. దాంతో చెరకు రైతులు, భూ బాధితులు అయోమయంలో ఉన్నారు. చెరకు రైతులకు, నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేసేందుకే తాను స్వతంత్ర అభ్యర్థిగా పోరాటం చేస్తున్నానని చెప్పిన ఆశప్ప.. ఎన్నికల ప్రచారం ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నిస్తున్నారు. బీఎస్పీ అభ్యర్థి జంగం గోపి సైతం తన ప్రచారంలో వేగాన్ని తగ్గించి నట్టు ఆరోపణలు వస్తున్నాయి. మిగతా 17 మంది కనీసం ఎక్కడ కూడా కనిపించకపోవడం గమనార్హం. దాంతో ప్రధాన పార్టీల వారు పలువురికి నామినేషన్లు వేయించి.. వారికి సంబంధించిన పాసులను, వాహనాలను ఎన్నికల ఖర్చుగా చూయించేందుకు ఇలాంటివి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్పవు

నవతెలంగాణ-కొండాపూర్



పొరపాటున కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేస్తే ప్రజలకు కష్టాలు తప్పవని బీఆర్ఎస్ సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ ఆరోపించారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మరోమారు బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే.. మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకువస్తామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను క్లుప్తంగా వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.విటల్, జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, సీడీసీ చైర్మెన్ బుచ్చిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, సర్పంచ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండా.. అందరికీ అండా



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

గులాబీ జెండా ప్రజలందరికీ అండగా ఉంటుందని.. కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నారాయణఖేడ్ మండలంలోని బంద్రాన్‌పల్లి గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేశానన్నారు. అనేక సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందించామన్నారు. కాబట్టి మరోమారు కారు గురుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ రాజు రాథోడ్, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మాజీ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ కిస్టమ్మ కిష్టయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెమల్లె మాణిక్యం, నాయకులు గణపతి, పండరి నాయక్, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

సిర్గాపూర్ మండలంలోని పోల్చాపూర్ గ్రామం, నాగిల్‌గిద్ద మండలంలోని కరసగుత్తికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో నల్లవగు నీటి ప్రాజెక్టు మాజీ చైర్మెన్ సాయిలు, వడ్డే ఎల్లయ్య, గొడ్లరాములుతో పాటు 40 కుటుంబాలు, నారాయణఖేడ్‌టౌన్ కోఆప్షన్ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలా ధ్యక్షులు సంజీవ్ పాటిల్, ఎంపీటీసీ రాములు, మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ రాములు, పార్టీ గ్రామాధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చక్కర పరిశ్రమను తెరిపిస్తాం

- లేనియెడల ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం
- జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్



నవతెలంగాణ-ఝరాసంగం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్తూరు చక్కెర పరిశ్రమను తెరిపిస్తామని.. లేని యెడల ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుని ఈ ప్రాంత రైతులను ఆదుకుంటామని మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.చంద్రశేఖర్ రావు చెరకు రైతులకు హామీ ఇచ్చారు. 'వస్తున్న మీకోసం' అనే ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పొట్టిపల్లి, బర్దిపూర్, బిడకన్న, ఝరాసంగం, టోప్యా నాయక్ తండా, సిద్ధాపూర్, బోరేగావ్, బొప్పాన్‌పల్లి, ప్యాలరం, మేదపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. పదేండ్ల కాలంలో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగించారన్నారు. ఎన్నికల సమయంలో మళ్లీ రాబోతున్నారని నియోజకవర్గంలోని ఏ గ్రామాలకు బీఆర్ఎస్ నాయకులను రానివ్వకూడదన్నారు. తాము అధికారంలోకి రాగానే అసైన్మెంట్, వక్ఫ్ భూముల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నిమ్జ్ రైతులకు న్యాయం చేసే విధంగా 2013 భూ సేకరణ చట్టం అమలు జరిగేలా కృషి చేస్తామన్నారు. మహీంద్రా, నిమ్జ్ పరిశ్రమలలో ఈ ప్రాంత యువకులకు 80 శాతం ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని అందుకు తనను ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్, ఎంపీపీ దేవదాస్, నాయకులు ముల్తానీ, వేణుగోపాల్ రెడ్డి, నాగేష్ పాటిల్,సాబేర్,గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కారు.. సారు.. సర్కారుతోనే గ్రామాలభివృద్ధి

నవతెలంగాణ-గుమ్మడిదల

కారు.. సారు.. సర్కారుతోనే గ్రామాలభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ పటాన్చెరువు ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలంలోని, కొత్తపల్లి, నల్లవల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, కానుకుంట, రామ్ రెడ్డి బాయ్, వీరారెడ్డిపల్లి, ముల్లగూడెం, అనంతారం, గ్రామాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు.. సీఎస్ఆర్ తన సొంత నిధులతో మండలంలో దేవాలయాలు, మసీదులు, చర్చీలు నిర్మించామన్నారు. అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించి ఇచ్చామన్నారు. నిత్యం ప్రజా సేవలో ఉంటున్న తనను మరోమారు ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీలు ప్రభాకర్ రెడ్డి, చీదు పద్మ కొండల్‌రెడ్డి, బుద్ధుల పార్వతమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు కంజర్ల శ్రీనివాస్, దోమడుగు శంకర్, బానోవత్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు ఖానాపురం మోహన్ రెడ్డి, రత్నం, సీనియర్ నాయకులు వడ్డే నరసింహ, పెంటయ్య, సత్యనారాయణ, గంగారాం తదితరులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్, పార్టీ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

నవతెలంగాణ-కల్హేర్

బీఅర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని.. కాబట్టి మరోసారి బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వారి స్వగ్రామమైన ఖానాపూర్ కేతోపాటు.. ఖానాపూర్ తాండా, తుకారాం తండా, బిబిపేట్, బీబీపేట్ తండా, రాపర్తి, అలీఖాన్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమిష్టిగా పనిచేసి.. ప్రతీ గడపకు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ భూపాల్ రెడ్డిని గెలపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధిని చూసి మరోసారి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయలేని పనులను.. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. కాగా పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సమక్షంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రమావత్ రాంసింగ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, ఎంపీటీసీ అంజయ్య, సర్పంచ్ గోపాల్ రెడ్డి, బిబిపేట్ సర్పంచ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ కొని యువకుడు మృతి



నవతెలంగాణ-చేర్యాల

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగపురి గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల పట్టణానికి చెందిన బండోజు భాను(25) టెంట్ హౌస్ దుకాణం నడిపిస్తు ఉంటారని, తన పని నిమిత్తం చేర్యాల నుంచి మేడ్చల్ వెళ్తున్న తరుణంలో నాగపురి శభాష్ గూడెం గ్రామాల మధ్య సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు యాదగిరిగుట్ట నుంచి తిరిగి సిద్దిపేటకు వస్తున్న సమయంలో బస్సు బైక్ ఎదురెదురుగా ఢీ కొనడంతో భాను తలకు తీవ్ర గాయాలై అక్కడికి అక్కడే మృతి చెందారని తెలిపారు.

నర్సన్నపేటలో సామూహిక కుంకుమార్చన



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని సీఎం దత్తత గ్రామమైన నరసన్నపేటలో కేసీఆర్ మూడవసారి లక్షకు పైచీలుకు మెజార్టీతో గెలిపించాలని గ్రామ మహిళలు దుర్గామాత దేవాలయంలో కుంకుమార్చన, అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణ వేణి, మహిళలు తదితరులున్నారు.

ఎన్నికల విధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి



- పోలీస్ కమీషనర్ ఎన్.శ్వేత

నవతెలంగాణ-కోహెడ

ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలని జిల్లా సీపీ ఎన్.శ్వేత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఠాణాను సందర్శించి ఎన్నికల విధి విధానాలపై సలహాలు, సూచనలు తెలిపారు. అలాగే మండలంలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, నార్మల్ పోలింగ్ కేంద్రాలను గురించి అడిగి తెలుసుకున్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ కిరణ్, కోహెడ ఎస్సై తిరుపతి, అక్కన్నపేట ఎస్సై వివేక్ పాల్గొన్నారు.

రోడ్ సేఫ్టీ మనందరి బాధ్యత



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు, సలహాలు పాటించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ బి. సురేఖ అన్నారు. శుక్రవారం రోడ్ సేఫ్టీ ఉత్సవాల్లో ఉత్తమ డ్రైవర్లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా శశి హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పంచ సూత్రాలను పాటించి సంస్థ కేఎంపిఎల్ పెంచే దిశగా కండక్టర్ డ్రైవర్ పనిచేయాలన్నారు. రోడ్ సేఫ్టీ డే కార్యక్రమంను పురస్కరించుకొని ఉత్తమ డ్రైవర్ లను ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ముఖ్యంగా 26సంవత్సరాల నుంచి ప్రమాద రహిత డ్రైవరగా నిల్చినటువంటి ఎండి.మోహిసిన్ డ్రైవర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనె హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి


- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యాక్షులు గూడ స్వామి



నవతెలంగాణ-కోహెడ

కాంగ్రెస్ గెలుపుతోనె హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని కోహెడ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు గూడ స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు సహాకరించిన కాంగ్రెస్‌నే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేల్పుల వెంకటస్వామి, సీనియర్ నాయకులు గొరిట్యాల లక్ష్మణ్, చుక్క అశోక్, తిరుపతిగౌడ్, చాంద్‌బాయ్, ఇల్లందుల శ్రీనివాస్, కనకయ్య సుధాకర్, శంకర్, వేల్పుల రాజమల్లు పాల్గొన్నారు.

హరీశ్‌రావును ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి



నవతెలంగాణ-సిద్దిపేట

మంత్రి హరీశ్‌రావును ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిద్దిపేట అసెంబ్లీకి పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హరీశ్‌రావు తన అఫిడవిట్‌లో తన సొంత కొడుకునే మర్చిపోయారా అని ప్రశ్నించారు. లేక తన ఆస్తుల వివరాలు బహిర్గతం కావొద్దని తన వివరాలు దాచిపెట్టారా అన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో లింగం, సాయి కుమార్ ముదిరాజ్, రామకృష్ణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం సందర్శన



నవతెలంగాణ-అక్కన్నపేట: మండలంలోని జనగాం మార్కెటింగ్ సెంటర్‌ను సిద్దిపేట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి, రైతులను కొనుగోలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీడి ఓబలేసు హుస్నాబాద్, అక్కన్నపేట ఎంపీడీవో లు రాఘవేందర్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, ఏపిఎం శ్రీనివాస్, సీసీలు అశోకు ,తిరుపతి వివో ఏలు మమత, అనిత, స్వరూప, పాల్గొనడం జరిగింది.

రఘునందన్ రావుతో పైసా అభివృద్ధి కాలేదు

- ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన రఘునందన్‌రావు ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కేంద్రం నుంచి పైసా అభివృద్ధి తీసుకురాలేదని బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గోసాన్‌పల్లి, రఘోత్తంపల్లి, ఆకారం, రామక్కపేట, బొప్పాపూర్, ఏనాగుర్తి, చౌదర్ పల్లి గ్రామాల్లో జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ , ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత నెల 30న కొత్త ప్రభాకర్ రెడ్డిని ఎవరో కత్తితో దాడి చేస్తే మీ అందరి ఆశీస్సులతో ప్రాణాపాయం తప్పిందన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పిటిసి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనారా గౌడ్, సర్పంచులు లక్ష్మీనరసారెడ్డి, నాగభూషణం, చింతల పద్మా ప్రభాకర్, శోభ స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో మహిళలకు సముచితం స్థానం లేదు

- కాంగ్రెస్‌కి రాజీనామా చేసి కత్తి కార్తీక
- మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కాంగ్రెస్‌లో మహిళలకు సముచితం స్థానం లేదని మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర భవన్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో కత్తి కార్తీక గౌడ్ 30 మందితో కలిసి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కత్తి కార్తీక బీఆర్ఎస్‌లో చేరడం శుభ పరిమాణమమని, ఆమె ఉన్నత విద్యావంతురాలు అని బలమైన నాయకురాలన్నారు. అలాగే ఆమెకు పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని, అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్‌లో మహిళలకు స్థానం ఉండదని, మహిళ బీసీ బిడ్డలకు టిక్కెట్లు ఇవ్వరని మంత్రి ఆరోపించారు. తదనతరం కత్తి కార్తీక గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో బీసీ మహిళ బిడ్డ అయిన తనకు సముచిత స్థానం కల్పించలేదని, ఏడాది పాటు కాంగ్రెస్‌లో కష్టపడి దుబ్బాకలో చైతన్యం చేస్తే తనకు టికెట్ ఇవ్వలేదని ఆ పార్టీ సిద్ధాంతాలు, రేవంత్ రెడ్డి విధానాలు నచ్చక పార్టీ వీడి బీఆర్ఎస్‌లో చేరానన్నారు. మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి విజయానికి పని చేస్తానన్నారు. పార్టీలో చేరిన వారిలో కొత్త దేవి రెడ్డి, సాయ గౌడ్, కుమ్మరి రవీందర్, చాకలి నాగులు పట్నం రాములు, ఐరేని సాయితేజ గౌడ్, మహేందర్ గౌడ్, దుబ్బ రాజా గౌడ్, శ్రీనివాస్, బిక్షపతి, పరశురాములు, లింగం రాజు, చిట్టిపాక రాజు, రషీద్, బాబా, అనిల్, రఫీ, నరేందర్‌లు ఉన్నారు.

అన్యాయం చేసిన కేసీఆర్ ఈ ప్రాంతంలో అడుగుపెట్టే అర్హత లేదు

- జనగామ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

అన్యాయం చేసిన కేసీఆర్ ఈ ప్రాంతంలో అడుగుపెట్టే అర్హత లేదని జనగామ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గానికి బీఆర్ఎస్ నాయకులు ఆంధ్రోళ్లని ఈ ప్రాంతానికి అన్యాయం చేసిన కేసీఆర్ కు అడుగుపెట్టే అర్హత లేదని అన్నారు. రైతుల పంట పొలాల కోసం ఎంతో కష్టపడి తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో తపా స్ పల్లి,లద్దునూర్, గండి రామరం రిజర్వాయర్లు తీసుకొచ్చి సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు కక్షకట్టి తపస్ పాల్లిజర్వాయర్ సాగునీరును తరలించకపోతున్నారని అన్నారు. తాము ఒప్పుకోనందునే నాపై అక్కసు తో పార్టీ నుండి బయటకు పంపించారని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజలను అంగట్లో సరుకుల్లాగా కొనేస్తూన్నారని విమర్శించారు. స్థానికుడనైనా తమను ఊరూరా ప్రజలు ఆశీర్వదిస్తూనే ఉన్నారని అన్నారు. చేర్యాల ఒకప్పుడే తాలూకా, నియోజకవర్గ కేంద్రంగా ఉండేదని, చేర్యాల నియోజకవర్గ తరలిపోవడానికి పొన్నాల లక్ష్మయ్యనే కారణమని అన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు పోరాడుతుంటే కెసిఆర్ హరీష్ రావు అల్లుడు మామలు కలిసి రెండు మండలాలను సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వెల్ ప్రాంతాలకు తరలించి ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిన చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, రామగళ్ళ పరమేశ్వర్, కొమ్ము నర్సింగరావు, ఉడుముల భాస్కర్ రెడ్డి, పుర్మ ఆగంరెడ్డి, కొమ్మూ రవి, అంబాల నాగేశ్వర్ గౌడ్, బండి శ్రీనివాస్, చెవిటి లింగం, సందుల సురేష్, ఉడుముల బాల్ రెడ్డి, కాటం మల్లేశం, ముత్యాల యాదగిరి, రాగుల శ్రీనివాస్ రెడ్డి, దాసరి శ్రీకాంత్, సూతరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మాటలు పచ్చి అబద్ధాలు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడిన మాటల్లో ఒక్క మాట కూడా నిజం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ తీసేస్తుందని చెప్పడంలో పచ్చి అబద్ధమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధరణికి ,రైతుబంధుకు ఎలాంటి సంబంధం లేదని ధరణి పేరిట భూమాత పోర్టల్ ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెడుతుందని ఆయన అన్నారు. ప్రాజెక్టుల పేరుట బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందని నర్సాపూర్ నియోజకవర్గనికి ఒక్క చుక్క నీరు కూడా రాలేదని ఆయన గుర్తు చేశారు. .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గోమారం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం చిలిప్ చెడు మాజీ జెడ్పిటిసి శేష సాయి రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ సిటింగ్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తనకు స్వయా నా పెదనాన్న అని కాంగ్రెస్ పార్టీలోకి రావాలని బహిరంగ లేఖ రాసినట్లు శేష సాయి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి ,కరుణాకర్ రెడ్డి ,శేష సాయి రెడ్డి , సుహాసిని రెడ్డి ,శ్రీనివాస్ గుప్తా ,మల్లేశం, అశోక్, రిజ్వాన్ ,అశోక్ గౌడ్ ,రామా గౌడ్ ,ఆనంద్ యాదవ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

రక్త దానం చేసి ప్రాణ సంజీవనిగా నిలుద్దాం



నవతెలంగాణ-రాయపోల్

రక్తదానం మహాదానం అనీ, అన్ని దానాలలోకెల్లా రక్త దానం చాల గొప్పద్దని, రక్తదానం చేసి ప్రాణ సంజీవనిగా నిలుద్దామని భ్యాగరి శివ కుమార్ అన్నారు. లక్ష్మక్కపల్లి ఆర్విఎం ఆస్పత్రిలో ఎ పాజిటివ్ రక్తం అత్యవసరం ఉందని ఫోన్ ద్వారా వచ్చిన సమాచారానికి స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్లి శివకుమార్ రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా కులమత బేధాలు లేకుండా ఎవరికైనా సరే అత్యవసర సమయంలో రక్తం అవసరం అనే సమాచారం తెలిస్తే రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. వర్గల్ మండలంలోని షేర్‌పల్లి గ్రామానికి చెందిన మల్లయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగ శస్త్ర చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే వెంటనే ఆర్విఎం ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.

సామాజిక భద్రతకు కృషి చేద్దాం



నవతెలంగాణ-రాయపోల్: మహిళ సాధికారత, సామాజిక భద్రతకు కృషి చేద్దామని, నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, న్యాయం కోసం పోరాడుదామని, నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సంఘ సేవకులు మహమ్మద్ ఉమర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నో పార్టీలు, ఎంతో మంది నాయకులు అధికారంలోకి వచ్చారని కానీ నియోజకవర్గం మాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నిరంతరం ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని నిస్వార్థంగా ప్రజాసేవ చేసే నాయకులే లేరన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి దుబ్బాక నియోజకవర్గంలో నిస్వార్థంగా నిరుపేదలు, అనాథలు, వృద్ధులకు కులమత భేదాలు లేకుండా ఎన్నో ప్రజాసేవా కార్యక్రమాలు చేస్తున్నానన్నారు.

చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ

నవ తెలంగాణ- చేగుంట : బోనాల గ్రామ చౌరస్తాలో ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. శుక్రవారం అధికారులు, పోలీసులు కారును తనిఖీ చేశారు. దౌల్తాబాద్ నుండి రామయంపేట్ వెళ్లే దారి, అలాగే చేగుంట నుండి బోనాల కొండాపూర్ మీదుగా దుబ్బాక సిద్ది పేటకు దారి వెళ్తుంది. ఎన్నికల ఉన్నందున వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, హెడ్ కానిస్టేబుల్ సత్యం, కానిస్టేబుల్ వెంకటేష్, కెమెరామెన్ పాల్గొన్నారు.